

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం

02 జూన్ 2025 పేజీలు : 08


## స్వచ్ఛ నెల్లూరు మన లక్ష్యం

8 లో

మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి



# ఇక రేషన్ ఎప్పుడైనా తీసుకోవచ్చు

- రేషన్ దుకాణాల వద్ద రేషన్ పంపిణీతో ప్రజలకు మేలు
- త్వరలోనే మరిన్ని సరకులు అందించేందుకు ప్రభుత్వం కృషి
- రేషన్ దుకాణంలో సరకుల పంపిణీని ప్రారంభించిన ఎంపీ వేమిరెడ్డి, మంత్రి నారాయణ



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన రేషన్ దుకాణాల వద్ద నిత్యావసరాల పంపిణీ వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణతో కలిసి ఆయన ఆదివారం జనార్ధన రెడ్డి కాలనీలో 102 నెంబర్ రేషన్ డిపో వద్ద పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ.. ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసిందని, రేషన్ షాపుల ద్వారా అందించాలని ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందన్నారు. దీని ద్వారా ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఎవరూ తమ పనులు మానుకొని రేషన్ కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేదన్నారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు ఎప్పుడైనా రేషన్ తీసుకోవ చ్చని తెలిపారు. ఈ పాత విధానం ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని వివరించారు. రేషన్ దుకాణాల్లో తక్కువ ధరకే మరిన్ని సరకులు అందిం చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఎండియూ వాహనాల ద్వారా రేషన్ ఇచ్చే విధాన్ని ప్రభుత్వం రద్దు చేసిందని, రేషన్‌షాప్‌ల ద్వారా అందించాలని ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 1 కోటి 46 లక్షల కార్డ్స్ ఉన్నాయని, ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి 12 వరకు, సాయంత్రం

మిగతా 2

## అస్తవ్యస్తమైన ప్రజా పంపిణీ వ్యవస్థను సరిదిద్దాం



- 'ఇంటింటికీ రేషన్' రేషన్ పేరుతో అక్క చెల్లెళ్లను వీధుల్లో నిలబెట్టారు
- గతంలో వేళాపాళా లేని విధానంతో ప్రజలు చాలా అవస్థలు పడ్డారు
- ప్రజల కోరిక మేరకే రేషన్ షాపు వద్ద సరుకులు పంపిణీ చేసే పాత విధానం కొనసాగింపు
- సరుకుల వివరాలను నోటీసు బోర్డ్ ద్వారా సమాచారం అందించాలని డీలర్లకు ఆదేశం 02
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

## పురిటి గడ్డ రుణం తీర్చుకుంటాం

- 54వ డివిజన్లో పర్యటించిన మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
- జనార్దన్ రెడ్డి కాలనీలో కోటి రూపాయలతో షాదీ మంజిల్‌కు భూమి పూజ
- మంత్రి నారాయణ రూ.50 లక్షలు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రూ.50 లక్షలు
- మొత్తం కోటి రూపాయలతో పనులకు శ్రీకారం
- త్వరలో సీఎం చేతుల మీదుగా భగత్‌సింగ్ కాలనీవాసులకు పట్టాలు పంపిణీ

04



## వైసీపీ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీయాలనుకోవడం పొరపాటు

వైసీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఖలీల్ వెల్లడి




మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని అక్రమ అరెస్టు చేసినంత మాత్రాన వైసీపీ కార్యకర్తల్లో మనోధైర్యం కోల్పోదని రాష్ట్ర వైసీపీ మైనార్టీ విభాగం కార్యదర్శి ఖలీల్ వెల్లడించారు. కాకాణి అక్రమ అరెస్టును మైనార్టీ విభాగం తరుపున ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాలు 07లో

## లోకేష్ ఆరు సూత్రాలంటే.. వైసీపీ క్రిమినల్ ఐడియాలజీని ఆవిష్కరిస్తోంది

- ప్రజలు సైకిల్‌తో కొట్టినా.. వైసీపీ సైకోలకు బుద్ధి రాలేదు
- ఏపీ నాశనాన్ని కోరుకుంటున్న వైసీపీ, బ్లూ మీడియా
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



కడప వేదికగా జరిగిన మహానాడు సూపర్ సక్సెస్‌ను వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని, విద్యా శాఖ మంత్రిగా లోకేష్ బాబు చేపట్టిన సంస్కరణలను ఓర్వలేని స్థితికి చేరిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. 03

## కష్టపడితేనే ఉన్నత లక్ష్యాలు

క్రమశిక్షణ, మంచి ఆలోచనలతోనే ఉజ్వల భవిష్యత్

మంత్రి కొలుసు పార్థసారథి

2 లో



# కష్టపడితేనే ఉన్నత లక్ష్యాలు

- క్రమశిక్షణ, మంచి ఆలోచనలతోనే ఉజ్వల భవిష్యత్
- మంత్రి కొలుసు పార్థసారథి
- ఘనంగా విద్యార్థిని విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమం
- లక్ష్యం నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని విద్యార్థులకు మంత్రి పిలుపు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** క్రమశిక్షణ, మంచి ఆలోచనతో ముందుకు సాగితే లక్ష్యాలు సాధించి ఉజ్వల భవిష్యత్ పొందవచ్చని, ప్రతిఒక్కరూ ఉన్నతస్థానాలు అధిరోహించవచ్చని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విద్యార్థులకు ఉద్బోధించారు. ఆదివారం ఉదయం నెల్లూరు నగరంలోని కొండాయపాలెం గొలగమూడిరోడ్డులో గల యాదవ భవన్‌లో యాదవ ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదోతరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గృహనిర్మాణ, ఐ అండ్ పీఆర్ మంత్రి పార్థసారథి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, యాదవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మాదాల వెంకటేశ్వర్లు, పలువురు యాదవ సంఘ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. యాదవ సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. యాదవ విద్యార్థులతో పాటు ఇతర బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల్లోని ప్రతిభ గల విద్యార్థులను కూడా ప్రోత్సహించేందుకు యాదవ సంఘం నేతలు నిర్ణయం తీసుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. ఒక వర్గానికే కాకుండా ప్రతిభ ఉన్న బడుగు బలహీన దళిత విద్యార్థులకు కూడా చేయూత ఇవ్వాలని నిర్ణయించడం, అందరిని కలుపుకుని సమాజాభివృద్ధికి కృషి చేయడం యాదవ సంఘం గొప్పతనానికి నిదర్శనంగా మంత్రి చెప్పారు. యాదవులు ఆరాధ్య దైవం కృష్ణుడి అవతారాలు ప్రపంచానికి మార్గదర్శనం చేశాయని, ప్రపంచాన్ని జయించగల శక్తియుక్తులు కృష్ణతత్వంతో సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ కూడా కృష్ణుడి నుంచి స్ఫూర్తి పొంది సంస్కారవంతమైన ఆదర్శమైన జీవితాన్ని గడపాలని సూచించారు. ఏదీ కూడా కష్టపడకుండా ఊరికే రాదని, ప్రణాళికాబద్దంగా తెలివితో సాధన చేస్తే అన్ని అవరోధాలు తొలగి మంచి భవిష్యత్ లభిస్తుందన్నారు. ఎందరికో మార్గదర్శకులు, పరిశ్రమల రంగంపై మంచి పట్టుగల చుక్కా కొండయ్యను స్ఫూర్తిగా తీసుకుని పారిశ్రామిక రంగాల వైపు పయనించేందుకు యువత ఆలోచనలు చేయాలన్నారు. రాష్ట్రప్రభుత్వం విద్యార్థులకు, యువత భవిష్యత్ కోసం ప్రణాళికాబద్ధంగా పరిశ్రమలను ఆహ్వానిస్తుందని, రాష్ట్రంలో యువనేత లోకేష్‌బాబు పరిశ్రమల ఏర్పాటుకు, ఉద్యోగ ఉపాధి కల్పనపై ప్రత్యేక శ్రద్ధపెట్టారని చెప్పారు. సమాజంలో ఉన్నతంగా ఎదిగేందుకు అనేక అవకాశాలు ప్రస్తుతం ఉన్నాయని, ప్రతిఒక్క అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. యాదవ సంఘం అభివృద్ధికి తన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పిన మంత్రి, యాదవ భవన్ పూర్తి చేసేందుకు తనవంతుగా రూ.లక్ష విరాళాన్ని అందించారు. అనంతరం పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు, సర్టిఫికెట్లు, బ్యాగులను మంత్రితోపాటు ఎంపీ బీద మస్తాన్‌రావు అందించారు. తొలుత చుక్కా కొండయ్య, మాదాల వెంకటేశ్వర్లు, సుజాతమ్మ దంపతులను, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, పలువురు యాదవ సంఘ ప్రముఖులను మంత్రి, ఎంపీ ఘనంగా సత్కరించారు. తొలుత విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో యాదవ సంఘ నేతలు, ఉద్యోగులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు

- టౌన్ హాల్లో నిర్విరామంగా కార్యక్రమాలు
- ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన నేత సుజయ్ బాబు









**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సితార ఎంట్రైన్‌మెంట్ ద్వితీయ వార్షికోత్సవం, ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకొని నెల్లూరు పుర మందిరం ఏసీ హాల్లో ఎన్టీఆర్ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. నిర్వాహకురాలు లావణ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు హాజరయ్యారు. ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్విరామంగా కార్యక్రమాలు జరిగాయి. శాస్త్రీయ, వెస్ట్రన్ విభాగంలో డాన్స్ పోటీలు, ఎన్టీఆర్, కృష్ణ నటించిన చిత్రాల్లో సినిమా పాటల పోటీలు జరిగాయి. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఎన్టీఆర్ పురస్కారాలను అందజేశారు. సాయంత్రం ఎన్టీఆర్, కృష్ణాలు నటించిన సినిమా పాటలతో సంగీత విభావరి నిర్వహించారు. అబైండింగ్ హోమ్ ట్రస్ట్ ఫౌండర్ మారెళ్ళ టైటస్ నిర్మల్ కుమార్.. నృత్యకారిణి, వర్ధమాన నటి పసుగాటి యశస్వినీలకు ఎన్టీఆర్ పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి సుజయ్ బాబు, నిర్వాహకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సుజయ్ బాబును పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు.

# అస్తవ్యస్తమైన ప్రజా పంపిణీ వ్యవస్థను సరిదిద్దాం

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇంటిటికి రేషన్ సరుకుల పేరిట గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దే ఉద్దేశంతో ప్రజల కోరిక మేరకే రేషన్ షాపుల వద్దే సరుకులు పంపిణి చేసే పాత విధానాన్ని అమలులోనికి తీసుకు వచ్చామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కోవూరు పంచాయతిలోని పాటూరు రోడ్డులో చౌక ధరల దుకాణాన్ని సందర్శించి సరుకుల పంపిణీ విధానాన్ని ఆమె పరిశీలించారు. ఇంటిటికి రేషన్ సరుకుల పేరుతొ గత ప్రభుత్వం మొత్తం ప్రజా పంపిణీ వ్యవస్థనే అస్తవ్యస్తంగా మార్చిందన్నారు. గతంలో రేషన్ సరకుల వాహనం ఎప్పుడొస్తుందో తెలియదని, ఎక్కడికొస్తుందో కూడా తెలియని పరిస్థితులలో ప్రజలు రోడ్ల మీద పడి గాపులు కాసే పరిస్థితి వుండేదన్నారు. 'ఇంటింటికీ రేషన్' రేషన్ పేరుతో అక్క చెల్లెళ్ల గత ప్రభుత్వం వీధుల్లో నిలబెట్టిందన్నారు. వేళాపాళా లేని రేషన్ పంపిణీ విధానంతో ప్రజలు చాలా అవస్థలు పడ్డారన్నారు. 1వ తేదీ నుండి 15వ తేదీ లోపల ఏ రోజైనా కార్డుదారులు చౌక దుకాణాల్లో సరుకులు పొందవచ్చున్నారు. రేషన్ షాపుల్లో సరుకుల వివరాలను ఎప్పటికప్పుడు నోటీసు బోర్డ్ ద్వారా సమాచారం అందించేలా డీలర్లను ఆదేశించామన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు అలాగే అర్హులైన దివ్యాంగులకు ఇంటి వద్దకే సరుకులను అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిత్యావసర సరుకులను చౌక దుకాణాలలో పారదర్శకంగా పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు అధికారులు పర్యవేక్షిస్తున్నారని ప్రజలను ఇబ్బంది పెట్టకుండా సరుకులు పంపిణి చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి డీలర్లను కోరారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దారు నిర్మలానంద బాబా, ఎంపీడీఓ శ్రీహరి రెడ్డి, సర్పంచ్ యాకసిరి విజయమ్మ, పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, జొన్నవాడ ఆలయ సేవా కమిటి ఛైర్మన్ తిరుమూరు సుధాకర్ రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇక రేషన్ ఎప్పుడైనా తీసుకోవచ్చు

*(మొదటి పేజీ తరువాయి)*

4 నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ సరుకుల పంపిణీ జరుగుతుందని, 65 సంవత్సరాలుపై బడిన వారికి దివ్యాంగులకు 1వ తేదీ నుండి 5వ తేదీలోగా ఇళ్ల వద్దే అందించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 42 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం పథకం ప్రారంభమైనప్పటి నుంచి రేషన్‌షాపులు, పని చేసేవి.. ఈ ప్రక్రియను వైసీపీ ప్రభుత్వం గందరగోళానికి తెరలేపిందన్నారు. ఎండీయూ వాహనాల కోసం 1800 కోట్లు ఖర్చు చేసి, సక్రమంగా అందించక ప్రజలను ఇబ్బందులు పెట్టిందన్నారు. ఇంచార్జి కలెక్టర్ కార్తిక్, డిప్యూటీ మేయర్లు రూప్‌కుమార్ యాదవ్, తహసీన్ ఉన్నారు.

## ప్లాస్టిక్ ముప్పును నివారించాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్లాస్టిక్ వలన కలుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలందరూ అవగాహనతో మెలగాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి నెల్లూరు విభాగ పర్యావరణ ఇంజనీర్ అశోక్ అన్నారు. ఈనెల 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ కృష్ణయ్య.. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ కె.కార్తిక్‌ల ఆదేశాల మేరకు పర్యావరణ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆయన వెల్లడించారు. నెల్లూరు రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, కూరగాయల మార్కెట్‌లలో ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే నష్టంతో పాటు ఆరోగ్యపరంగా తలెత్తే సమస్యలను కళాజాత.. పాటల ద్వారా వివరించారు. ఒకసారి వినియోగించే ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా అందుబాటులో ఉన్న వస్తువులను ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణం బాగుంటేనే భావితరాల భవిష్యత్ బాగుంటుందనే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలని అశోక్ సూచించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి నెల్లూరు విభాగ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

లోకేష్ ఆరు సూత్రాలంటే..

# వైసీసీ క్రిమినల్ ఐడియాలజీని ఆవిష్కరిస్తోంది



- ప్రజలు సైకిల్‌తో కొట్టినా.. వైసీపీ సైకోలకు బుద్ధి రాలేదు
- ఏపీ నాశనాన్ని కోరుకుంటున్న వైసీపీ, బ్లూ మీడియా
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

*నెల్లూరు, మేజర్‌న్యూస్ :*

కడప వేదికగా జరిగిన మహానాడు సూపర్ సక్సెస్‌ను వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని, విద్యా శాఖ మంత్రిగా లోకేష్ బాబు చేపట్టిన సంస్కరణలను ఓర్వలేని స్థితికి చేరిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షంలో రాజీలేని పోరాటం, అధికారం చేపట్టాక రాష్ట్ర అభివృద్ధి కోసం.. యువ నాయకుడు పడుతున్న తపన చూసి జగన్ రెడ్డి నుంచి మాజీ మంత్రుల వరకు కడుపు మంటతో రగలిపోతున్నారన్నారు. మహానాడులో రాష్ట్ర భవిష్యత్ కోసం లోకేష్ బాబు ఆరు సూత్రాలను ప్రతిపాదిస్తే వైసీపీ మాత్రం తమ డీఎన్‌ఏలోని క్రిమినల్ కాన్సెపరసీ ఐడీయాలజీని ఆవిష్కరించిందన్నారు. వైసీపీ ఆవిష్కరించిన ఆ నాలుగు అంశాలను మీ ముందుకు తెస్తున్నానన్నారు. ఇబ్రహీంపట్నంలో మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడి వివాహ రిసెప్షన్ వేదిక వద్ద వైసీపీ శ్రేణుల ఆగడాలు మరీ శ్రుతిమించాయని, ఓ చిన్నారి వేసుకెళుతున్న సైకిల్‌ను లాక్కుని గాల్లోకి ఎగరేస్తారన్నారు. ఆ చిన్నారి తన సైకిల్ ఇచ్చేయని ఏడుస్తూ వేడుకుంటున్నా.. కాళ్లతో తొక్కి పైశాచిక ఆనందం పొందారన్నారు. తెనాలిలో రౌడీ షీటర్లు, గంజాయి బ్యాచ్ సభ్యులైన ముగ్గురికి పోలీస్ ట్రీట్మెంట్ ఇస్తే వాళ్లను జగన్ రెడ్డి పరామర్శిస్తాడంట.. ఆ ముగ్గురి క్రిమినల్ హిస్టరీ చూస్తే ఒక్కొక్కరిపై 9 కేసులున్నాయన్నారు. తిరుమల క్యూ లైన్‌లో కాకినాడకు చెందిన వైసీపీ నేత అచ్చారావు టీటీడీకి వ్యతిరేకంగా నినాదాలు ఇస్తాడని, ఆ నినాదాలను వైసీపీ పేటీఎం బ్యాచ్ సోషల్ మీడియాలో వైరల్ చేస్తుందన్నారు. పదో తరగతి పరీక్ష పత్రాల రీవాల్యుయేషన్ అంశాన్ని కూడా వైసీపీ రాద్ధాంతం చేస్తోందన్నారు. 2022లో రీవాల్యుయేషన్ కోసం 41,694 దరఖాస్తులు వస్తే.. 8,235 స్క్రిప్టులకు (20 శాతం) సంబంధించి మార్కుల్లో మార్పులొచ్చాయన్నారు. 2023లో 61,887 దరఖాస్తులు వస్తే 10,987 స్క్రిప్టుల (18 శాతం) మార్కుల్లో మార్పులు గుర్తించారన్నారు. 2025లో 66,363 దరఖాస్తులు వస్తే, 11,175 స్క్రిప్టల (18 శాతం) మార్కుల్లో మార్పులొచ్చాయన్నారు. ఈ ఏడాది మొత్తం మూల్యాంఖనం జరిగిన స్క్రిప్టులలో వ్యత్యాసం గమనిస్తే కేవలం 0.006 శాతం మాత్రమేనన్నారు. కానీ వైసీపీ లక్షలాది మంది విద్యార్థుల మనస్సుల్లో అనుమానాలు రేకెత్తించేలా వ్యవహరిస్తోందన్నారు. బ్లూ మీడియాతో వైసీపీ పేటీఎం బ్యాచ్ ఈ రాష్ట్రం నాశనమైపోవాలని కోరుకుంటోందన్నారు. రాష్ట్రంలో ఏ వ్యవస్థ బాగుండకూడదని వారు ఆశ పడుతున్నారన్నారు. ప్రజలు అన్యాయానికి గురైపోవాలని, రాష్ట్రం అధోగతి పాలవ్వాలని, వైసీపీ అధికారంలోకి రావాలనే లక్ష్యంతోనే బ్లూ మీడియా.. పత్రికలో వార్తలుంటున్నాయన్నారు. ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలు ఒక రాజకీయ పార్టీకి, ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తికి వస్తుండటం చాలా దురదృష్టకరం అన్నారు. ప్రజలు వైసీపీ అరాచకాలను గమనించే ఏడాది క్రితం సైకిల్‌తోనే కొట్టి 11 సీట్లకు పరిమితం చేశారని, ప్రజలు ఛీకొట్టినా ఇంకా బుద్ధి రాదా.. అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేసిన స్కాములన్నీ ఒక్కొక్కటిగా బయటపడుతున్నా సిగ్గు లేదా.. వైసీపీ హయాంలో చేసిన పాపాలు ఒకటా..రెండా భగవంతుడు అన్నీ చూస్తున్నాడు.. అనుభవించక తప్పదని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.

# విజన్ 2047 లక్ష్యంగా రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి

- ముఖ్యమంత్రి సరికొత్త ఆలోచనలతో రాష్ట్రంలో పట్టాలెక్కిన అభివృద్ధి
- పి-4 అనేది ఒక విప్లవాత్మక కార్యక్రమం
- క్వాంటమ్ వ్యాలీ టెక్నాలజీతో లక్షలాది ఉద్యోగాలు
- శరవేగంగా అమరావతి రాజధాని నిర్మాణ పనులు
- 2027 నాటికి పోలంవరం పూర్తి చేసేందుకు కృషి
- రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు పోలవరం-బనకచర్ల ప్రాజెక్ట్
- రాష్ట్ర గృహనిర్మాణ, ఐ అండ్ పిఆర్ మంత్రి కొలుసు పార్థసారథి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** విజన్ 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అగ్రపథంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సరికొత్త ఆలోచనలతో ముందుకుసాగుతున్నారని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఆదివారం యాదవ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల పంపిణీ కార్యక్రమానికి నెల్లూరుకు విచ్చేసిన మంత్రి పార్థసారథి పాత్రికేయులతో మాట్లాడారు. అన్నిరకాలుగా విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో పయనింపచేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తూ సరికొత్త విధానాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశాన్ని, విజన్ 2047 ద్వారా రాష్ట్రాన్ని ప్రపంచంలో ఉన్నతస్థానాల్లో నిలిపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికాబద్దంగా ముందుకు సాగుతున్నాయన్నారు. విద్యార్థులు, యువత అందరూ 2047 విజన్ లక్ష్యాలను అందుకునేందుకు భాగస్వాములు కావాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 7లక్షల కోట్లతో పెట్టుబడులు వచ్చాయని, పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటవుతున్నట్లు చెప్పారు. రాబోయే ఐదేళ్లలో సుమారు 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే ప్రధాన లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి చెప్పారు. టెక్నాలజీపరంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న సీఎం, ఐటి, సాఫ్ట్‌వేర్ కంటే కూడా మెరుగైన ఫలితాలు అందిస్తున్న క్వాంటమ్‌వ్యాలీ టెక్నాలజీని కూడా దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ఈ అడ్వాన్స్ టెక్నాలజీతో లక్షలాదిగా ఉద్యోగాలు వస్తాయని, ఆధునిక టెక్నాలజీ కొత్తపుంతలు తొక్కుతుందన్నారు. అమరావతి రాజధానిని అత్యద్భుతంగా తీర్చిదిద్దే పనులు మొదలయ్యాయని, ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితి నుంచి 2027 డిసెంబరులోగా పూర్తిచేసేలా పోలవరం ప్రాజెక్టును పట్టాలెక్కించారని, 80వేల కోట్లతో పోలవరం-బనకచర్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టి గోదావరి జలాలు వృథాగా సముద్రంలో కలవకుండా రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు సీఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. నెల్లూరు జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు జాతీయరహదారులతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఎక్కడా లేనివిధంగా సమాజంలో పేదల అభివృద్ధికి సీఎం చంద్రబాబు చేపట్టిన పి4 కార్యక్రమం ఒక విప్లవాత్మకమైన మార్పుకు నాంది పలుకుతుందని మంత్రి చెప్పారు. సంపన్న వర్గాల వారు అట్టడుగున్న వున్న నిరుపేదలకు చేయూతనిచ్చి ఆ కుటుంబాలను పేదరికం నుంచి బయటపడేసే గొప్ప కార్యక్రమం పి4 అని మంత్రి చెప్పారు. ఈ వినూత్న కార్యక్రమాలతో రాష్ట్ర జిడిపి కూడా బాగా పెరిగి అన్నిరంగాల్లో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని మంత్రి ఆకాంక్షించారు. ప్రతిపక్షాలు కూడా తాము చేసిన తప్పులను సరిదిద్దుకుని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.




### త్వరలోనే అర్హులైన జర్నలిస్టుందరికీ అక్రిడిటేషన్ కార్డులు

రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందిస్తామని మంత్రి పార్థసారథి చెప్పారు. 2014లో సీఎం చంద్రబాబు హయంలో 21 వేల అక్రిడిటేషన్‌కార్డులు అందిస్తే, గత ప్రభుత్వం కేవలం 12 వేలు మాత్రమే ఇచ్చిందని మంత్రి చెప్పారు. అర్హులైన అందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలనే ఉద్దేశంతో మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా ప్రభుత్వం నియమించిందని, పూర్తిగా అధ్యాయనం చేసిన తరువాత ఈ క్యాబినేట్‌లో గానీ, వచ్చే క్యాబినేట్‌లోని చర్చించి వీలైనంత త్వరగా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్ పాల్గొన్నారు.

# నోవాలో రక్తదాన శిబిరం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా నెల్లూరు నగరంలోని నోవా బ్లడ్ బ్యాంకులో ఆదివారం కోటంరెడ్డి అభిమానుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. అభిమానులకు రక్తదాన సర్టిఫికెట్లను అందజేశారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం పట్ల కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో అవేన్యూస్ అధినేత పెనుబల్లి కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. గిరిధర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయటం మరింత మందికి స్ఫూర్తినిస్తుందన్నారు. కార్యక్రమంలో నోవా బ్లడ్ బ్యాంకు అడ్మినిస్ట్రేటర్ మోపూరు భాస్కర్ నాయుడు, బావిశెట్టి వెంకట కిషోర్, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి మన్నేపల్లి రఘు, అంగన్వాడి సెల్ అధ్యక్షురాలు సిహెచ్ శాంతి, అల్తూరి మస్తానయ్య, బీసీ సెల్ అధ్యక్షులు కుంచాల విజయభాస్కర్, శివ కార్తికేయ ట్రేడర్స్ అధినేత తేజ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు మొదలైంది టీడీపీతోనే : సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. తోటపల్లి గూడూరు మండలంలోని నరుకూరు తోటపల్లి గూడూరు పంచాయతీలలో రాజగోపాల్‌రెడ్డి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా రేషన్ షాపులను సందర్శించి లబ్ధిదారులకు రేషన్ అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 42 సంవత్సరాల క్రితమే నందమూరి తారక రామారావు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతిగా ఉంటూ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ వచ్చారని తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఏ పేదవాడికి రేషన్ పూర్తిగా అందలేదని విమర్శించారు. ఇంటింటికి రేషన్ పేరుతో సుమారు 1600 కోట్లతో రేషన్ వాహనాలను ఏర్పాటు చేసి ఒక కూడలి వద్ద బండిని ఆపి రేషన్ దారులను అక్కడికే పిలిచేవారని తద్వారా కొంతమంది చిరు ఉద్యోగులు రేషన్ తీసుకోలేని పరిస్థితి ఉండేది అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో రేషన్ షాపులు మరలా ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతినెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం సాయంత్రం రెండు పూటలా రేషన్ అందించేందుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ముఖ్యంగా వికలాంగులకు రేషన్ డీలర్ స్వయంగా సరుకులు ఇంటికి తీసుకెళ్ళి ఇచ్చేలాగా చర్యలు చేపట్టామన్నారు. లబ్ధిదారులకు ఎప్పుడు వీలుంటే అప్పుడు 15 రోజుల్లోపు రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర మండల అధ్యక్షులు కొణతం రఘుబాబు సన్నా రెడ్డి సురేష్ రెడ్డి అన్నం శ్రీనివాసులు మన్నెం జితేంద్ర మన్నెం మధు మన్నెం కిరణ్ ఇతర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలపై సమీక్ష



**దుత్తలూరు / వింజమూరు, మేజర్‌న్యూస్ :** దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ వెంగమాంబ తల్లి పేరంటాలు బ్రహ్మోత్సవాల నిర్వహణపై రెవెన్యూ, పోలీస్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖ, అధికారులతో, ఈవో ఉషారాణి, శ్రీ వెంగమాంబ తల్లి ఆలయ చైర్మన్లు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఐదు శాఖల అధికారులతో, ఎమ్మెల్యే మాట్లాడారు. వారి శాఖల పనితీరు చేయవలసిన పనులను, ఈవో ద్వారా సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా గత సంవత్సరం బ్రహ్మోత్సవాలలో జరిగిన లోపాలను, తిరిగి జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకుని బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని, ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాలను స్వయంగా ఎమ్మెల్యే పరిశీలించారు. ముఖ్యంగా భక్తులు టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు. వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. దాతల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవడమే కాకుండా, అందరినీ భాగస్వామ్యం చేయాలన్నారు. బడిలో గుడిలో రాజకీయాలు వద్దని, బ్రహ్మోత్సవాలకు వాలంటీర్లను నియమించి, వారి ద్వారా భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. శ్రీ వెంగమాంబ తల్లి ఆలయ అభివృద్ధికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఆరుకోట్ల 80లక్షలతో ప్రతిపాదనలు పంపామని, నాలుగు కోట్ల ఐదు లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. శ్రీ వెంగమాంబ తల్లి ఆలయం నుండి ఉదయగిరి కోట శ్రీ ఘటిక సిద్దేశ్వరం వరకు పర్యాటక కేంద్రంగా తయారు చేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. దాతలు సహకరించినప్పటికీ, అవసరమైన చోట్ల మాత్రమే నిర్మాణాలు జరిపే విధంగా, చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఇష్టానుసారంగా నిర్మాణాలు జరిపి, మరల వాటిని తొలగించడం లాంటి కార్యక్రమాలు చేపట్ట వద్దన్నారు. జూన్ 15 నుండి 19వ తేదీ వరకు జరుగు బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నాయకులు, భక్తులు, దాతల సహకారంతో, మునుపెన్నడూ లేని విధంగా అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుపుతామన్నారు. అవసరమైనప్పుడు ఆలయ సన్నిధికి చేరుకొని దగ్గరుండి ఏర్పాట్లు చేసేందుకు కూడా నేను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడమే అజెండాగా సమీక్ష నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గోడ పోస్టర్లను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డిఓ వంశీకృష్ణ ఆలయ చైర్మన్ కరుణాకర్ నాయుడు టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మలేరియాపై అవగాహన అవసరం : డిఎం అండ్ హెచ్ఓ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మలేరియా నివారణ మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి సంతపేట గుప్తా పార్కువరకు మలేరియా నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించి, అనంతరము అవగాహన సమావేశాన్ని కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ వి. సుజాత మాట్లాడుతూ.. మలేరియా వ్యాధి ఎనాఫిలిస్ ఆడదోమ కుట్టడం ద్వారా ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందుతుందని, చలి, వాంతులు వణుకుతో కూడిన తీవ్ర మైన జ్వరం లక్షణాలు కలిగి ఉంటుందని దోమ కుట్టిన ఎనిమిది నుండి 12 రోజుల్లో వ్యాధి లక్షణాలు బయటపడతాయని వెంటనే చికిత్స తీసుకుంటే ఈ వ్యాధి నయం అవుతుందని, ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ మలేరియా నివారణ కొరకు నియంత్రణ కొరకు నిర్మూలన కోసం నిబద్ధతతో పనిచేస్తుందని దానికి ప్రజల సహకారం పూర్తిగా అందించాలని కోరారు. అప్పుడే 2030 సంవత్సరానికి దేశం నుండి మలేరియా తొలగింపు దిశగా చేసిన పథక రచనలో భాగంగా నివారణ చర్యలు చేపట్టడం మలేరియా ని తొలగించడం ఈ 'సంవత్సరపు మలేరియా నివారణ 'లక్ష్యంగా ముందుకు సాగాలని తెలియజేశారు. అనంతరం జిల్లా మలేరియా అధికారిణి వి.హుస్సేనమ్మ మాట్లాడుతూ.. మలేరియా వ్యాధి అంతం మనతోనే జరగాలని మరల వనరులు చేకూర్చుకొని, మరల క్రొత్తగా ఆలోచించి, మరలా ఉత్తేజం పొందు అనే నినాదాలతో మలేరియా నివారణ మా సోత్సవాలు జరగాలని ప్రజలకు తెలియజేశారు. ప్రజలు అందరిలో మార్పుతో మలేరియా అంతం సాధ్యం అవుతుందని తెలియజేశారు. ఈ వ్యాధి నివారణకు దోమల కుట్టకుండా, పుట్టకుండా చూసుకోవాలని వ్యాధి లక్షణాలు కనపడిన వెంటనే తగిన చికిత్స తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం సహాయ మలేరియా అధికారి వి.నాగార్జున రావు ఇంటి పరిసరాలలో దోమలు లార్వాలు పెరిగే ప్రదేశాలు వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలు గురించి ఆశాలకు ప్రజలకు వివరించారు. అనంతరం మానవహారం మలేరియా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె ఖాదర్ వలీ, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు, జిల్లా పీఎంపీ యూనియన్ నాయకులు, పీఎంపీ డాక్టర్లు, మలేరియా సిబ్బంది, ఫైలేరియా సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు రేషన్ కష్టాలు తప్పాయి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఇప్పటివరకు రేషన్ పంపిణీ వాహనాల ద్వారా జరుగుతున్న సమయంలో కొందరు సమయానికి ఉండకపోయినచో వారి రేషన్ తీసుకోవడం కష్టంగా ఉండేది అంతేకాకుండా ఒక సెంటర్లో బండి వెళితే అక్కడికి వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి ఉండేది. కానీ ఈ పరిస్థితిని పరిశీలించిన కూటమి ప్రభుత్వం పాత పద్ధతిలోనే డీలర్ల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేసే పద్ధతికి శ్రీకారం చెప్పిందని మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి తెలిపారు. ఆదివారం వారు పాతూరు రేషన్ షాప్ నందు రేషన్ సరుకును కార్డుదారులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని కోరుకుంటూ అనేక పథకాలను అమలు చేస్తుందని ముఖ్యంగా రేషన్ పంపిణీ ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. అందుచేత గత ప్రభుత్వ హయాంలో ఎండియూ వాహనాలు వల్ల ప్రజలు పడే ఇబ్బందులను గమనించి ఆ విధానానికి స్వస్తి పలికిందని తిరిగి పాత పద్ధతిలో ప్రజలకు సౌకర్యవంతంగా ఉన్న పద్ధతిలోనే పంపిణీ జరిగేందుకు మార్పు చేసిందన్నారు. ప్రస్తుతం నిర్దేశించిన గడువు లోపల ఏదో ఒక సమయంలో వెళ్లి రేషన్ సరుకులు తీసుకుని అవకాశం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిద్దిగుంట శ్రీనివాసులు రెడ్డి డీలర్ మంచాల రమణయ్య కార్డుదారులు ఉన్నారు.

## పద్మావతమ్మ పార్థివ దేహానికి నివాళి



**నెల్లూరు, మేజర్ న్యూస్ :** నెల్లూరు పడారుపల్లి వికలాంగుల కాలనీలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస రావు (ఆర్ఎస్ఆర్) మాతృమూర్తి పద్మావతమ్మ పార్థివ దేహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చంద్రశేఖర్‌రెడ్డి భగవంతుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు.

## డీలర్ల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని దేవరపాలెం గ్రామంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ షాపు డీలర్ల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా దేవరపాలెం గ్రామ రేషన్ షాపును ప్రారంభించి, గ్రామస్థులకు రేషన్ సరుకులను నెల్లూరు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్ యాదవ్, వేదగిరి లక్ష్మీనరసింహ దేవస్థాన మాజీ చైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, టిడిపి నాయకులు కుర్ర శ్రీనివాసులు రెడ్డి, నారాయణ రెడ్డి, తాటిపర్తి బాబు, ముత్యంశెట్టి శీనయ్య, గుంజి అంకులు, టి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పురిటి గడ్డ రుణం తీర్చుకుంటాం : మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు 54వ డివిజన్ జనార్ధన్ రెడ్డి కాలనిలో షాదీ మంజిల్ నిర్మాణ పనులకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదివారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఇందుకోసం కోటిరూపాయల చెక్కును నగరపాలక సంస్థ కమిషనర్ నందన్‌కి ఎంపీ, మంత్రి సంయుక్తంగా అందజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి నారాయణ, ఎంపీ ప్రభాకర్ రెడ్డిలకు మంగళ హారతులిచ్చి స్థానిక మహిళలు ఘన స్వాగతం పలికారు. షాదీ మంజిల్ నిర్మాణానికి సహకరించిన మంత్రికి, ఎంపీకి స్థానిక ముస్లిం సోదర సోదరీమణులు జేజేలు పలికారు. ప్రజాసేవలో తరిస్తున్న నేతలకు మంచి జరగాలని ముస్లిం పెద్దలు దువా చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ సమావేశంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. నెల్లూరు 54వ డివిజన్ జనార్ధన్ రెడ్డి కాలనిలో షాదీ మంజిల్ నిర్మాణ పనులు ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. 2014-19లో ఎవరూ అడగకుండానే నెల్లూరును రూ.5250 కోట్లతో అభివృద్ధి చేసామని చెప్పారు. తద్వారా పురిటిగడ్డ రుణం కొంతమేర తీర్చుకున్నానని తెలిపారు. 2024 ఎన్నికల్లో మైనారిటీ సోదరులు తనకు ఎంతో అండగా నిలిచారని మంత్రి నారాయణ గుర్తు చేశారు. నెల్లూరు సిటీ ప్రజల సంయుక్త కృషితో చరిత్రలో నిలిచిపోయేలా 77 వేల ఓట్ల మెజారిటీతో తనను గెలిపించారని సంతోషం వ్యక్తం చేశారు. తన కోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికీ న్యాయం చేస్తానని మంత్రి భరోసా ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని ప్రస్తుతం నిలబెట్టుకుంటున్నానని చెప్పారు. దాంతో 54వ డివిజన్ జనార్ధనరెడ్డి కాలనీ వాసుల కల నెరవేరబోతోందన్నారు. జనార్ధన్ రెడ్డి కాలనీలో గత ప్రభుత్వం ఆపేసిన షాదీ మంజిల్ పనులను తిరిగి ప్రారంభిస్తున్నామని చెప్పారు. 2019 లో కోటిరూపాయ కార్పొరేషన్ నిధులతో షాదీమంజిల్ పనులు ప్రారంభించామని, అయితే ఆ పనులను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిలిపివేసిందన్నారు. గత పాలకులు అభివృద్ధి పనుల విషయంలో శాడిజాన్ని చూపించారని మండిపడ్డారు. అప్పట్లోనే షాదీ మంజిల్ పూర్తయ్యేదని, అలా పూర్తి అయి వుంటే ముస్లిం సోదరులకు ఎంతో ఉపయోగంగా ఉండేదన్నారు. పరిపాలన చేతకాక రాష్ట్రంలో వ్యవస్థలన్నింటిని గత ప్రభుత్వ అస్తవ్యస్తం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసారని దుయ్యబట్టారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక అనుభవజ్ఞుడు ముఖ్యమంత్రి కావటంతో రాష్ట్రంలో పాలన గాడిలో పడుతోందని తెలిపారు. షాదీ మంజిల్ నిర్మాణానికి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా నేను ఎన్నికల్లో హామీ ఇచ్చామని, ఆ మేరకు చలో యాభై లక్షల రూపాయలు విరాళం ఇచ్చి కోటి రూపాయలతో పనులను ఈరోజు పునః ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇందుకు అదనంగా నిధులు అవసరం అయితే కార్పొరేషన్ ద్వారా కానీ వక్ఫ్ బోర్డు ద్వారా కానీ సమకూరుస్తామని తెలియజేశారు. అన్నీ హంగులతో సర్వాంగ సుందరంగా అక్టోబర్ లోపు షాదీ మంజిల్ పూర్తి చేస్తామని తెలిపారు. ఎన్నో ఏళ్ళుగా పరిష్కారం కానీ భగత్ సింగ్ కాలనీ వాసుల సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిష్కరించారని కొనియాడారు. వైఎస్సార్సీపీ ఎన్నికల్లో ఓట్ల కోసం దొంగపట్టాలు ఇచ్చి మోసం చేసిందని ఎద్దేవా చేశారు. అధికారం లోకి వచ్చాక సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చామని, మేరకు సమస్యను క్యాబినెట్‌లో పెట్టి 1400 కుటుంబాలకు శాశ్వత ఇంటిపట్టాలు ఇచ్చేలా ఆమోదముద్ర వేయించామని మంత్రి నారాయణ గర్వంగా చెప్పారు. త్వరలో సీఎం చేతుల మీదుగా పట్టాలు అందచేస్తామని తెలియజేశారు. నెల్లూరు సిటీలో ఐదువేల మందికి ఇంటిపట్టాల సమస్య పరిష్కరిస్తామన్నారు. సిటీ లోని ప్రతీ ఇంటికీ మంచినీటి కొళాయి, 2 రూపాయలకే 20లీటర్ల మినరల్ వాటర్ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఆపేసిన అండర్ గ్రౌండ్ పనులను తిరిగి ప్రారంభించామని తెలిపారు. ఆ పనులు కూడా ఏడాదిలోపు పూర్తి చేస్తామన్నారు. ఒక్క రూపాయికే డ్రైనేజీ కనెక్షన్ ఇవ్వబోతున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకొని దోమల రహిత నగరంగా నెల్లూరును తీర్చి దిద్దెందుకు సహకరించాలని మంత్రి కోరారు. అలాగే వీఆర్సీ హైస్కూల్ ని రూ.15 కోట్లతో ఆధునీకరిస్తున్నామని, తద్వారా నగరంలోని వెయ్యిమంది నిరుపేద విద్యార్థులకు ఈ ఏడాది అడ్మిషన్ కల్పిస్తామని సంతోషంగా చెప్పారు. కార్పొరేట్ ని మించిన విద్యను పేదపిల్లలకు అందిస్తామన్నారు. ఇక్కడ చదివే విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్, భోజనం, స్నాక్స్ ఉచితంగానే కల్పించబోతున్నట్లు వెల్లడించారు. వీఆర్సీ హై స్కూల్ ను దేశంలోనే రోల్ మోడల్‌గా నిలబెడతామన్నారు. అదేవిధంగా నెల్లూరు సిటీలో ముస్లిం సోదరులకు ఏ కష్టం వచ్చినా అండగా నిలిచి ఆదుకొంటామని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట



ప్రకారం సొంతనిధులతో షాదీ మంజిల్ నిర్మిస్తున్నామని తెలిపారు. నెల్లూరులో వేల కోట్ల అభివృద్ధి చేసిన ఘనత మంత్రి నారాయణదని కొనియాడారు. అభివృద్ధి కోసం పరితపించే మంత్రి నారాయణ ఉండటం మన అదృష్టమని అభినందించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి టీడీపీ పార్టీకి చాలా వ్యత్యాసం ఉందన్నారు. మహానాడులో టీడీపీ మంత్రులు, అధ్యక్షుల క్రమశిక్షణ చూసానని, అయితే మాజీ సీఎం జగన్ వద్ద ఇలాంటి సిస్టమ్ లేదని ఎంపీ వేమిరెడ్డి గత ప్రభుత్వ పాలనపై ఎద్దేవా చేశారు. తదనంతరం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. టీడీపీ హయాంలో శంకుస్థాపన చేసినా వైఎస్సార్సీపీ పనులు ఆపేసిందని తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. నేతల విరాళంతో పాటు కార్పొరేషన్ నిధులు కలిపి రెండు కోట్లతో షాదీ మంజిల్ నిర్మాణం ప్రస్తుతం జరుగుతుండడం శుభ సూచికమన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి పొంగూరు నారాయణ లాంటి మంచి మనసున్న నేతల కలయిక అరుదైనదని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే అనీల్ చేయలేని పని ప్రస్తుత మంత్రి నారాయణ చేసి చూపించారన్నారు. భగత్ సింగ్ కాలనీలోని 1400 మందికి శాశ్వత ఇంటిపట్టాలు మంజూరు చేయించారని తెలియజేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవటంలో ఎంపీ, మంత్రికి ఎవరూ సాటిలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిప్యూటీ మేయర్ తహసీన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, నగర మైనారిటీ కమిటీ అధ్యక్షులు ఇక్బల్, స్థానిక కార్పొరేటర్ షఫియా బేగం, క్లస్టర్ ఇన్‌చార్జ్ జహీర్, కో అప్షన్ సభ్యులు జమీర్, టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నచ్చిన సమయంలో రేషన్ తీసుకోవచ్చు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా ప్రతినెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం జూన్ 1నుండి ప్రారంభమైందని టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన చామదాలలో రేషన్ షాప్ వద్ద లబ్ధిదారులకు రేషన్ సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో వైసిపి ప్రభుత్వం ఎండియు వాహనాలంటూ విచ్చలివిడిగా కోట్లు ఖర్చు చేసిందన్నారు. అలాగే ఇంటి వద్దకే రేషన్ అంటూ ఓదరు కొట్టారు. కానీ ఎండియు వాహనం వచ్చినపుడు ఇంట్లో ఎవరూ లేకపోతే ఆనెల సరుకులు లబ్ధిదారులకు అందకుండా పోయాయి, తిరిగి సరుకులు కావాలని అడిగితే సమాధానం చెప్పేవారు లేకుండా పోయారు. ఆ పరిస్థితిని గమనించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు అందుబాటులో వారికి నచ్చిన సమయంలో రేషన్ తీసుకునే విధంగా చర్యలు చేపట్టారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా లబ్ధిదారులు తమకు అనుకూలమైన సమయానికి రేషన్ తీసుకోవచ్చు అన్నారు. అలాగే 60 ఏళ్ల పైబడిన వృద్ధులకు, మరియు దివ్యాంగులకు డీలర్ల ద్వారా వారి ఇంటి వద్దకే రేషన్ పంపిణీ జరుగుతుందన్నారు. రేషన్ షాపుల ద్వారా ప్రజలు ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు సాయంత్రం 4గంటల నుండి 8గంటల వరకు రేషన్ సరుకులు తీసుకు వచ్చని తెలిపారు. అలాగే సరుకులు అవసరం లేని వారికి డిబిటీ పద్ధతిలో నగదు కూడా ఇవ్వటం జరుగుతుందన్నారు. గతంలో ఇళ్ల వద్ద లేని వారు ఆ నెల సరుకులను వదిలేసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. అయితే ప్రస్తుతం లబ్ధిదారులువారికి నచ్చిన సమయంలో ప్రతి నెల రేషన్ తీసుకోవచ్చని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబును రాష్ట్రంలోని మహిళలు కొనియాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చామదుల టిడిపి నాయకులు, మునగాల వెంకటేశ్వర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, దేవరపల్లి కృష్ణారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లెగసీ వ్యర్థాల బయో మైనింగ్‌ను ప్రారంభించిన ఎంపీపీ

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని దొంతాలి గ్రామంలో 24 కోట్ల రూపాయల వ్యయంతో డంపింగ్ యార్డ్‌లో ఉన్న లెగసీ వ్యర్థాలను బయో-మైనింగ్ చూసే పనులను టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ తో కలిసి నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్ యాదవ్ ఆదివారం ప్రారంభించారు.



నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని దొంతాలి డంపింగ్ యార్డ్‌లో ఉన్న లెగసీ వ్యర్థాలను బయో మైనింగ్ ద్వారా రాబోయే తొమ్మిది నెలల్లో పూర్తిగా ఉన్న వ్యర్థాలను తొలగించడం శుభపరిణామం అని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. పై కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఈఈ రహమత్ జాని, ఏఈ అంజి రెడ్డి, శ్రీవేదగిరి లక్ష్మీనరసింహ దేవస్థాన మాజీ చైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, టిడిపి నాయకులు మలినేని వెంకయ్య నాయుడు, చండి మురళి, గిరి, బాలు వెంకట రమణయ్య, టి.విజయ్, చండీ సునీల్, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గంగపాలెంలో ఘనంగా గంగమ్మ తిరునాళ్ల

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని గంగపాలెం గ్రామంలో ఆదివారం గంగమ్మ తిరునాళ్ల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మూడు రోజులపాటు గ్రామస్తులు ఉత్సవాలను నిర్వహించారు. చివరి రోజున మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి పొంగళ్ళు



పొంగించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో 15 సంవత్సరాల తర్వాత గంగమ్మ తిరునాళ్ళు నిర్వహిస్తుండడంతో గ్రామానికి చెందిన వారే కాకుండా చుట్టుపక్కల గ్రామాలైన రాజుపాలెం చుంచులూరు, పడమటి నాయుడుపల్లి కొత్తపల్లి తదితర ప్రాంతాల నుంచి, ఇతర ప్రాంతాల్లో ఉన్న భక్తులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో హాజరై తిరునాళ్ళను ఆనందోత్సాహాలతో ఎంతో కోలాహలంగా నిర్వహించారు.

## వికసిత్త కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని ములుమూడి గ్రామంలో వికసిత్త కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ రైస్ రీసెర్చ్ హైదరాబాద్ నుండి సైంటిస్టులు డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు. అలాగే కృషి విజ్ఞాన కేంద్రం నుండి శాస్త్రవేత్త లలితా శివజ్యోతి కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీఎం కిసాన్ భూసార పరీక్షలు, ఫార్మర్ రిజిస్ట్రేషన్స్ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎస్‌వి నాగమోహన్ సహాయ వ్యవసాయ సంచాలకులు నందం శ్రీనివాసులు గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి అనూష, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలంలో అభివృద్ధి పనులు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సహకారంతో జరుగుతున్నాయని తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్ అన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయితీ రామస్వామి పాలెంలో లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడడంతో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి లేళ్ల పల్లి సుధీర్ సమస్యను ఎలక్ట్రికల్ ఏఈ జడ రాయా దృష్టికి తీసుకొని వెళ్లడంతో నూతన ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫారంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బోగోలు మండలంలో సీసీ రోడ్లు, మెటల్ రోడ్లు, డ్రైనేజీ కాలవల సమస్యను, విద్యుత్ సమస్యలను, రైతులకు సాగు నీరు సమస్యలను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి దృష్టికి తీసుకుని పోవడంతో సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పూర్తి చేస్తున్నారని అన్నారు. బోగోలు పంచాయతీ కుమ్మరి వారి వీధిలో లో వోల్టేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎలక్ట్రికల్ అధికారి దృష్టికి తీసుకుని పోవడంతో కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫారంను అమర్చారని, విశ్వనాథరావుపేట పెట్రోల్ బంకు ప్రక్కన హై స్కూల్ రోడ్డు విద్యుత్ లైన్లు రోడ్డుకి క్రిందగా



ఉండడంతో వాటిని నూతన స్తంభాలను ఏర్పాటు చేసి కొత్త విద్యుత్ లైన్లను అమర్చారని తెలిపారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని త్వరలో ప్రారంభిస్తుందని, రాష్ట్రం అభివృద్ధికి నారా చంద్రబాబు నాయకత్వం చాలా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువత నాయకులు లీలపల్లి కిషోర్‌బాబు, సందేశ్, ధన్యాసి శ్రీధర్, శివ కోటయ్య, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొనాలంటే ఆసక్తి తినాలంటే విరక్తి

● ప్రస్తుతం మామిడి పండ్ల పరిస్థితి ● తగ్గిన దిగుబడి ● తినడానికి వీలు కానీ మామిడి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మధురాతి మధురమైన మామిడి పళ్ళు నేడు తినడానికి వీలుగాని పరిస్థితిలో ఉన్నాయి పైకి నిగనిగలాడుతూ లోపల పురుగులతో కూడి నల్లగా మారిపోయి ఉంటున్నాయి. కొనుగోలుదారులు మామిడి పండ్లను కొనుగోలు చేసినప్పుడు పైకి మామిడి పండ్లు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తూ కొనాలని ఉత్సాహాన్ని కలిగిస్తున్నాయి. కానీ తినేందుకు సిద్ధ పడి కాయను కోయగా లోపల పురుగులతో ఉండి నల్లగా కనిపిస్తున్నా దాంతో కొనుగోలుదారులు ఆవేదన గురవుతున్నారు. డబ్బు పోవడమే కాకుండా తినడానికి వీలు లేకుండా ఉన్నాయి. మామిడి తోట యజమానులు ఈ పరిస్థితిని చూసి ఆందోళనకు గురవుతున్నారు లక్షల అధి రూపాయలు పెట్టుబడి పెట్టి ప్రస్తుతం దిగుబడి లేక అటు ధర లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అని రైతులు వాపోతున్నారు.

**గతంలో కంటే పెరిగిన పెట్టుబడులు :** ప్రస్తుత సంవత్సరం మామిడి పంటకు పెట్టుబడులు పెరిగాయని రైతులు తెలియజేస్తున్నారు. పడమటి గాలుల వల్ల పండిన పంట రాలిపోతుందని దీనివల్ల నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అంతే కాకుండా పూతదశ నుంచి రసాయనికి మందులను ఎక్కువగా వాడాల్సి వస్తుంది. దీంతో అదనపు పెట్టుబడులు పెట్టాల్సి వస్తుందని రైతులంటున్నారు మామిడి తోటలకు నల్లి బింగు తెగులు తదితర తెగుళ్లు రావడంతో రసాయన ఎరువుల వాడకం కూడా పెరిగింది.

**తగ్గిన మామిడి ధరలు :** మామిడిపళ్ళు గత వారంలో టన్ను సుమారు 35000 ఉండగా ప్రస్తుతం ఆ ధర 20వేలకు పడిపోయిందని ఈ ధరతో





పెట్టుబడులు కూడా రావని ఆవేదన చెందుతున్నారు. పెట్టుబడి పెరగడం ధరలు తగ్గడం అందులో పండ్లు కూడా సరిగా లేకపోవడంతో మామిడి రైతులు నష్టపోయే అవకాశం ఉంది.

**ప్రకృతి సహకరించలేదు : రైతు నరేష్ రెడ్డి**

ప్రకృతి మామిడి రైతుకు సరిగా సహకరించలేదని అందుచేతనే పండ్లు పైకి బాగా కనిపిస్తున్న లోపల చెడిపోవడం జరుగుతుందన్నారు. ఎంతో కొనుగోలుదారులు కూడా ముందుకు రావడం లేదు కనీసం పంట కోసేందుకు కూడా కూలీలు కూడా దొరక లేదు. గతవారం ధరలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం ధరలు పడిపోవడంతో నిరాశ ఎదురవుతుంది.

# వడ్డెర రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారులు సంఘం మర్రిపాడులో దేవల్ల వెంకటరమణయ్య అధ్యక్షతన మండల విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాది, ఎపి వడ్డెర వృత్తిదాల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. జూన్ నెల చివరి వారంలో నెల్లూరు నగరంలో జరుగు ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం ప్రధమ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వడ్డెర వృత్తిదారులు వడ్డెరలు అందరూ ఐక్యంగా, ఒకే మాట, ఓకే తాటిపై ఉండి సమస్యలపై పనిచేసి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. అదేవిధంగా సంఘాన్ని బద్వేల్ టౌన్ లోను నియోజకవర్గంలోనూ జిల్లాలో బలోపేతం చేయాలని ఆయన కోరారు. వెంటనే వడ్డెర కార్పొరేషన్‌కు రూ.1000 కోట్లు నిధులు కేటాయించి కార్పొరేషన్ విధి విధానాల ప్రకటించి కార్పొరేషన్ ద్వారా వడ్డెర్లకు 90శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలను అందించి వృత్తిదారుల సంక్షేమానికి తోడ్పడాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో వడ్డెర మహిళలపై చిన్నారులపై వడ్డెర్లపై వృత్తిదారులపై భూస్వాములు అగ్రకులాల వాళ్ళు, అల్లరి మూక అత్యాచారాలు, అగత్యాలు, దౌర్జన్యాలు హత్యలు చేస్తున్నారని వీటిని అరికట్టడానికి ఎస్సీ, ఎస్టీల మాదిరిగా అట్రాసిటీ ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకొని వచ్చి వడ్డెర్లకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తెలుగుదేశం అధికారానికి ముందు ఎన్నికల సభలలో వడ్డెర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశాడు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఎన్నికల సభలలో మాట్లాడుతూ.. వడ్డెరలు నిత్యం శ్రమజీవులని వారి శ్రమ సమాజానికి ఎంతో ఉపయోగపడిందని కూటమి అధికారంలోకి వస్తే కొండలపై గుట్టలపై క్వారీలపై మైనింగ్ గనులపై వడ్డెర్లకు హక్కు కల్పిస్తామని మాయ మాటలు చెప్పి వడ్డెర్ల ఓట్లను కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వడ్డెరల, వడ్డెర వృత్తిదారుల సమస్యలను పట్టించుకోకుండ వారి సమస్యలను గాలికి వదిలేసారని వెంటనే స్పందించి వడ్డెర్ల సమస్యలను పరిష్కరించాలని లేదంటే రాబోయే రోజుల్లో తగు బుద్ధి చెప్తారని డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దేవల్ల వెంకటరమణయ్య, బత్తల రత్నయ్య, కోశాధికారిగా వేముల శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా బత్తల చిన్న తిరుపాలు, సహాయ కార్యదర్శిగా కోటకొండ రామయ్య, గౌరవాధ్యక్షుడుగా కోటకొండ హాజరత్తయ్య, గౌరవ సలహాదారులుగా బత్తల పెద్ద హజరత్తయ్య, కమిటీ సభ్యులుగా బత్తల విజయకుమార్, దేవల్ల వెంకటరమణయ్య, బత్తల రాజేష్, బత్తల పెద్దతిరుపాలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాలనుంచి వడ్డెర వృత్తి దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ భూములు మావే..



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఊటుకూరు పంచాయతీ పరిధిలోని చింతపండు వేరు సర్వేనెంబర్ 1243లో ఉన్న ఒకటిన్నర ఎకరా భూమి తమదేనని ఇందిరానగర్ గిరిజన కాలనీకి చెందిన గిరిజనులు తెలిపారు. ఈ మేరకు వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాల నుంచి ఈ భూములు తమ పెద్దల ఆధీనంలో ఉన్నాయని అయితే ఈ భూములు పనికిరాని కారణంగా గతంలో కూడా జామాయిల్ మొక్కలు వేసి నష్టపోయామని తెలిపారు. ఈ భూములు సాగు కనుక్కోవడం కాకపోవటంతో అలానే వదిలేసామని ప్రస్తుతం వేరే వాళ్ళు వచ్చి ఇవి వారు భూములను చెప్పి రొయ్యల గుంటలు చేసుకుంటున్నారని ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. ఈ భూములు తమ్మి వినటానికి పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వీటికి ప్రతి సంవత్సరం శిస్తూ కూడా చెల్లిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరగిరి నాగమణి, ఇండ్ల సుబ్బమ్మ, చంబేటిపుట్టమ్మ, ఏకుల మని, ఇండ్ల లలిత, పొన్నూరు శారద, మొద్దు నాగేశ్వరి, రాపూరు బాబులు, వాసు, పొన్నూరు విగ్నేష్, భాను ప్రసాద్, నాని, నాగేశ్వర్, పోలయ్య, శ్రీనాథ్, మొద్దు గంగమ్మ, ఎందేటి శ్యామల, కొమరగిరి సుప్రతీక, చుక్కా ప్రవళిక పాల్గొన్నారు.

## రేషన్ షాప్‌లు ప్రారంభించిన సర్పంచ్

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** అర్హులైన పేదలకు రేషన్ షాపులు వద్దనే బియ్యం పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఆదివారం ఏ ఎస్ పేట మండలంలో ఉన్న 26, రేషన్ షాపుల ద్వారా ఆయా గ్రామ టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు పేదలకు బియ్యం పంపిణీ చేశారు.అందులో భాగంగా ఏ ఎస్ పేట మండల కేంద్రంలోని నగర్ ఖానా సెంటర్, వద్ద ఉన్న రేషన్ షాప్, నెంబర్ 2, అలాగే హై స్కూల్ రోడ్‌లో ఉన్న, రేషన్ షాప్ నెంబర్ 1, వద్ద స్థానిక పంచాయతీ సర్పంచ్ షేక్ తాజ్ ఉన్నిసా, టిడిపి నాయకుడు, షేక్ జిలాని బాష, ఆధ్వర్యంలో షాపులను ప్రారంభించి పేదలకు బియ్యం పంపిణీ చేశారు. అలాగే హసనాపురం, అనుమసముద్రం, పెద్దబీపురం, కావలి ఎడవల్లి,చిరమణ, శ్రీ కొలను, కుప్పురుపాడు, ఆయా గ్రామ టీడీపీ నాయకులు, ఆధ్వర్యంలో రేషన్ షాపులు ప్రారంభించి ఉచిత బియ్యాన్ని అర్హులైన పేదలకు అందజేశారు.

## ప్రజలకు అందుబాటులో రేషన్ షాపులు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామం నందు రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, గ్రామ టీడీపీ నాయకులు



రాపూర్ శేఖర్ గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు అన్నం సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. లబ్ధిదారులకు సరుకులు పంపిణీ చేయడంతో పాటు దివ్యాంగులు, వృద్ధులకు ఇళ్ల వద్దనే పంపిణీ చేసే విధానాన్ని తీసుకొచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రేషన్ షాపులను పునఃప్రారంభించింది. ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ సరుకుల పంపిణీ జరుగుతోందని తెలియజేశారు. అలాగే 42 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం పథకం ప్రారంభమైనప్పటి నుంచి రేషన్ షాపులు అలాగే పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పుడు ప్రజలకు వీలైన సమయంలో ఎలాంటి హడావుడి లేకుండా వచ్చి సరుకులు తీసుకెళ్లొచ్చు తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులకు ఇళ్లకే వెళ్లి సరుకులు అందజేస్తారు.ప్రజలకు సౌకర్యవంతంగా ఉండాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పట్టుబట్టి రేషన్ పంపిణీ విషయంలో మార్పులు తెచ్చారు. అలాగే కూటమి ప్రభుత్వం తెచ్చిన ఈ మార్పును ప్రజలు సంతోషంగా స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు రేషన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు పంపిణీలో.. సహనం పాటించండి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రేషన్ షాపులో సరుకులు పంపిణీ ప్రక్రియలో డీలర్లు సహనం, ఓర్పు పాటిస్తూ సమన్వయంగా ఉండాలని మండల అధికార పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నిర్వాసిత కాలనీ రేషన్ షాప్ నెంబర్ 43లో రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని అధికార పార్టీ అధ్యక్షులు నీలం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు డీలర్ల అసోసియేషన్ కార్యవర్గం ఘనంగా సన్మానం చేసింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ అధ్యక్షులు నీలం మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాత విధానంలో రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేయడం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. డీలర్లు సక్రమంగా పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయాల్లో రేషన్ సరుకులు పంపిణీ జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందన్నారు. వికలాంగులు అదేవిధంగా వృద్ధులకు రేషన్ సరుకులు చేర్చాలని మండల టిడిపి అధ్యక్షులు పేర్కొన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాలతో మండల కేంద్రంలో రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలియజేశారు. అనంతరం తాసిల్దార్ స్వప్న మాట్లాడారు. ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ సరుకులు పంపిణీ చేయాలని తాసిల్దారు డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ ప్రదీప్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేష్, వీఆర్వోలు స్పందన, రమణయ్య, అధికార పార్టీ నాయకులు బోలిగర్ల శ్రీనివాస్ యాదవ్, సుంకర శ్రీనివాసులు, అక్కయ్య గారి ఏడుకొండలు, శంకర్, ఎల్లయ్య, డీలర్లు షేక్ అబ్దుల్ షరీఫ్ బాబు, నడవడి సుమతి, పాండురంగయ్య, గిరి, నరసయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్తల మనో ధైర్యాన్ని దెబ్బతీయాలని అనుకోవడం పొరపాటు

## వైసీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఖలీల్ వెల్లడి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని అక్రమ అరెస్టు చేసినంత మాత్రాన వైసీపీ కార్యకర్తల్లో మనో ధైర్యం కోల్పోదని రాష్ట్ర వైసీపీ మైనార్టీ విభాగం కార్యదర్శి ఖలీల్ వెల్లడించారు. ఆదివారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అక్రమ అరెస్టును మైనార్టీ విభాగం తరుపున ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటువంటి అక్రమ అరెస్టులు, కుట్రపూరిత కేసులు వైఎస్ఆర్సిపి నాయకులు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయబోవని, పేద ప్రజలకు అండగా ఒక గొంతు వినిపించకూడదని ఇటువంటి అక్రమ అరెస్టులు చేపడితే వెయ్యి గొంతులై నినదిస్తామని పేర్కొన్నారు. తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఎటువంటి పోరాటాల కైనా సిద్ధంగానే ఉన్నాం. ఇటువంటి కేసులు ద్వారా మమ్మల్ని భయపెట్టలేరని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇచ్చిన హామీలు అమలుపరచలేని మీరు ఇటువంటి అక్రమ కేసుల ద్వారా ప్రజల దృష్టి మరల్చాలి అనుకుంటే జరగదు ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కూటమి ప్రభుత్వం చేసే అరాచక పాలనకు రాష్ట్రంలోని ప్రజలందరూ తిరగబడే రోజు తొందరలోనే ఉందన్నారు. ఎల్లకాలం మీ పరిపాలనే సాగదని తమ ప్రభుత్వం రాగానే అన్నిటి పైన విచారణ జరిపి తప్పు చేసిన వారిని కోర్టుకు లాగుతామన్నారు. జిల్లాలోని ముస్లిం సోదరులందరూ కాకాని గోవర్ధన్ రెడ్డికి అండగా నిలబడతాం. న్యాయవ్యవస్థ పై తమకు నమ్మకం ఉంది. గోవర్ధన్ రెడ్డి తప్పకుండా క్లీన్ చీట్‌తో బయటికి వస్తారు. వైసీపీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి సమీర్ ఖాన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ పరిపాలన బీహార్ కంటే దారుణంగా ఉందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సోమిరెడ్డి అక్రమాలను, అరాచ కాలను ప్రశ్నించినందుకే కాకాని గోవర్ధన్ రెడ్డిని అక్రమ అరెస్టు చేయడం దారుణం అన్నారు. నెల్లూరు జిల్లా రాజకీయాల్లో ఎన్నో ప్రముఖ కుటుం బాలు రాజకీయం చేసినప్పటికీ ఇటువంటి నీచ రాజకీయాలు ముందు ఎన్నడూ చూడలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో జిల్లాలో అరాచక పాలన తోపాటు, హత్యలు, మానభంగాలు, దాడులు విచ్చల విడిగా పెరిగిపోయాయని చెప్పారు. మద్యపానం, గంజాయి అమ్మకాలు విప రీతంగా పెరిగిపోయాయి. దీనివలన యువత పెడదారి పడుతున్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దిగజారిన రాజకీయాలు చేస్తున్నారు. నోటికి హద్దు అదుపు లేకుండా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలోనే కావాలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై కూడా ఇదేవిధంగా అక్రమ కేసులు బనాయించడం జరిగిందని చెప్పారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి కేసులో సిబిఐ విచారణ కోరుతూ కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వాలని పోతే వెంట నడిచిన వారందరి పైన కేసు పెడుతున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనని వారి పైన కూడా కేసులు పెడుతున్నారంటే అందులో ఎంత మాత్రం నిజాయితీ ఉందో తెలుస్తుందన్నారు. సంఘీభావంగా వందల మంది కార్యకర్తలు కదిలి వస్తే అందర్నీ వదిలేసి వారు అనుకున్న కొద్ది మందిని మాత్రమే కేసుల్లో ఇరికించడం జరిగిందని చెప్పారు. ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉండి ప్రజలకు సేవ చేయాల్సిన ఐఏఎస్, ఐపీస్ అధికారులు ప్రభుత్వంలో ఉన్న వారికి సలాం చేయడం, ప్రతిపక్ష పార్టీలపై తప్పుడు కేసులు పెట్టడం మంచిది కాదని వివరించారు. నెల్లూరు నగర నియోజకవర్గంలో మంత్రి నారాయణ అనుచరులు బుల్డోజర్ పాలన సాగిస్తున్నారు. తమకు నచ్చని ఎదుటి పార్టీ నాయకులపై అరాచకాలు చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ముస్లిం మైనారిటీ నాయకులు అబ్దుల్ మస్తాన్ మాట్లాడుతూ.. కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రజల మనిషి. ఎవరికి ఎటువంటి కష్టం నేనున్నానని ముందుకు నడిపే వ్యక్తి అన్నారు. సంవత్సరం క్రితం కోడేరు గ్రామంలో ఈతకు వెళ్లిన ఏడు మంది చిన్నారులు చనిపోతే వెంటనే ఎక్కడికి వెళ్లి వారి కుటుంబాలకు నేనున్నానని ఓదార్పునిచ్చిన వ్యక్తి గోవర్ధన్ రెడ్డి అన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిది చాలా నీచ చరిత్ర, అన్నారు. అలాగే కార్పొరేటర్ సత్తార్ మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతులో నొక్కాలని ఉద్దేశంతోనే ఇటువంటి అక్రమ కేసులు పెడుతున్నారు. శనివారం జరిగినటువంటి కార్యక్రమానికి తాను వెళ్లకపోయినా తన మీద కేసు పెట్టడం జరిగింది. ఆ సమయానికి నేను ఆరోగ్యం బాగాలేక ఇంట్లో పడుకుని ఉన్నాని చెప్పారు. తన మీద పెట్టిన కేసును బట్టి ఆ కేసులో ఎంత మాత్రం నిజాయితీ ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. మనం చేసే పాపాలు మన పిల్లలకు శాపాలుగా తగులుతాయని గుర్తుంచుకోవాలిని హితావు పలికారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రజలకు మంచి చేసి మంచి పేరు సంపాదించుకోవాలి కానీ ఇటువంటి అరాచక పాలన సాగిస్తే అదే మీకు తిరిగి వస్తుందని గుర్తుంచుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సిద్దిక్ మాట్లాడుతూ.. కాకాణి గోవర్ధన్ రెడ్డి ముస్లిం వర్గాలతోపాటు అన్ని వర్గాల ప్రజల నుండి మద్దతు వస్తుంది. ఆయన అక్రమ అరెస్టును అందరూ ఖండిస్తున్నారు. ఈ సమావేశంలో వైసీపీ ముస్లిం మైనారిటీ నేతలు మస్తాన్, జహీద్, ఇబ్రహీం, మీరా, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# కాకర్లచే ఆర్థిక సహాయం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** క్షణికావేశంలో చిన్న వయసులోనే ఆత్మహత్యలు చేసుకోవద్దని ఏమైనా ఆర్థిక సహాయం కావాలంటే తమ ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయగిరిలో ఉరి వేసుకుని మృతి చెందిన నవ్య కుటుంబ సభ్యులను పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల కిరణ్, మట్ల రామయ్య లక్ష్మయ్య, నల్లిపొగు రాజ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ దుకాణాన్ని మార్చండి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రామచంద్రపురం పంచాయతీ పరిధిలోని 13వ నెంబర్ రేషన్ దుకాణాన్ని మార్పు చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు స్థానికులు మాట్లాడుతూ.. రేషన్ దుకాణంలో ఉండాల్సిన నిత్యవసర సరుకులు డీలర్ ఇంట్లో పెట్టుకుని అక్కడి నుంచి సరుకులను ఇవ్వడం జరుగుతుందని దీనివల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లామని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితన రేషన్ దుకాణాన్ని మార్చి లబ్ధిదారులకు సరుకులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# యోగాసనాలపై అవగాహన



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయం ఆదివారం నాడు నయోగా కార్యక్రమం నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా జిల్లాలోని అన్ని చిల్డ్రన్ హోంలో యోగ ఆసనాలు చేయడం జరిగింది. నెల్లూరు చిల్డ్రన్ హోం పిల్లలతో జరిగిన యోగ కార్యక్రమంకు డీసీపీవో బి.సురేష్, సూపరింటెండెంట్ లక్ష్మీ బాయ్, కార్యక్రమంలో ఓఎస్‌సి సిబ్బంది, ఐసిపిఎస్ సిబ్బంది, చిల్డ్రన్ హోమ్ సిబ్బంది, చిల్డ్రన్ హోం, చిన్నారులు పాల్గొని యోగాసనాలు వేశారు.

# వెంకట కిషోర్ కుమార్ యాదవ్‌కు డాక్టరేట్



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి సబ్ ట్రెజరీలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కిషోర్ కుమార్ శనివారం చెన్నైలో ఇంటర్నేషనల్ అచీవ్‌మెంట్ అవార్డ్స్, ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమి, రియల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంయుక్త ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రం హొసూరులోని ఫార్చ్యూన్ హొటల్ నందు వివిధ రంగాలలో ప్రతిభ కనపరిచిన ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా నెల్లూరు నగరానికి చెందిన స్వచ్ఛంధ సేవకులు పిగిలాం వెంకట కిషోర్ కుమార్ యాదవ్ గత 10 సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక సేవల్ని గుర్తిస్తూ సోషల్ సర్వీసులో గౌరవ డాక్టరేట్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత అసిస్టెంట్ జడ్జి డాక్టర్ జె.హరిదాస్, కరాటే వరల్డ్ రికార్డు హోల్డర్ డాక్టర్ కరాటే శ్రీనాథ్, విశ్రాంత అసిస్టెంట్ కమీషనర్ డాక్టర్ లయన్ ఎస్‌బి చబ్బి, విశ్రాంత డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ బిఎస్ అంగడి, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలుగా మొయిళ్ల గౌరిరెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మని, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డిని వారి నివాసనందు నూతనంగా నియమతులైన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి రెడ్డి, మొయిళ్ల సురేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనం దంపతులకు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్వచ్ఛ నెల్లూరు మన లక్ష్యం : మంత్రి నారాయణ

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ నెల్లూరు లక్ష్యంగా పలు సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. 54వ డివిజన్లోని జనార్ధన్‌రెడ్డి కాలనీలో త్రీడి మీటర్ స్లీపింగ్ మిషన్లను ఆయన ఆదివారం ప్రారంభించారు. కోటి 30లక్షల రూపాయల విలువైన మిషన్లను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం వాటి పనితీరును మంత్రి నారాయణ స్వయంగా పరిశీలించి.. స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ కి వాటిని అప్పగించారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో పరిశుభ్రతకు పెద్దపీట వేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. స్వచ్ఛ ఆంధ్రకి ఏపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని.. అందుకు అనుగుణంగా ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వం నూతనంగా చేపట్టిన రేషన్ దుకాణాలను అయన ప్రారంభించారు. రేషన్ పంపిణీలో మార్పు తీసుకొచ్చిందని మంత్రి అన్నారు. ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ సరుకుల పంపిణీ జరుగుతుందని.. ప్రజలందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 42 ఏళ్ల



క్రితం ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం పథకం ప్రారంభమైనప్పటి నుంచి రేషన్ షాపులు అలాగే పనిచేసేవి.. ఈ ప్రక్రియను వైసీపీ ప్రభుత్వం మార్చి గందరగోళానికి తెరలేపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితోపాటు ఇన్‌చార్జ్ కలెక్టర్ కార్తిక్.. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# మహిళా సాధికారతే మా ప్రభుత్వ లక్ష్యం : మంత్రి నారాయణ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని.. అందుకు అనుగుణంగా ప్రభుత్వం వారికీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మెప్మా మహిళలతో అయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ సిటీగా ఉన్న నెల్లూరులోని మైపాడు సెంటర్లో 200 షాపులకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.బ్యాంకు ద్వారా రెండు లక్షల రూపాయలు మంజూరు చేయిస్తామన్నారు. అయితే ప్రతి మహిళకు తన వంతు కూడా ఒక లక్ష రూపాయలు సాయం చేస్తానని మంత్రి మంత్రి నారాయణ ప్రకటించారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఈ షాపులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటి నుంచి ఓ మహిళను పారిశ్రామికవేత్తగా చేయాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన వెల్లడించారు.20 రోజుల్లో స్మార్ట్ సిటీని సీఎం ప్రారంభిస్తారని తెలిపారు. తమ వ్యాపార అభివృద్ధికి రెండు కోట్ల సొంత నిధులు ప్రకటించిన మంత్రికి మెప్మా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ లీలా రాణి, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యాలయంలో సంబరాలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని వైఎస్ఆర్సిపి యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా చీదెళ్ల కిషన్ చంద్రశేఖర్ రెడ్డిని కలిసి ఆదివారం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా 100 మంది యువతతో కలిసి కేక్ కటింగ్ జరిపి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని చీదెళ్ళ కిషన్ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి చరిష్మాతో ఈరోజు ప్రతి ఇంట్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఉన్నారని అన్నారు. వారందరూ జగన్మోహన్ రెడ్డిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలోకి వచ్చినప్పటికీ పార్టీని సంస్థాగతంగా నిర్మాణం చేసుకునే దిశగా కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా అన్ని అనుబంధ సంఘాలకు గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కమిటీల నియామకాలను పూర్తి చేస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లాలో పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న వారందరికీ పార్టీ పదవుల్లో సముచిత ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. కిషన్ మొదటి నుంచి పార్టీలో ఎంతో



ఉత్సాహంగా ఉంటూ కష్టపడి పనిచేసే మనస్తత్వం గల వారిని తెలిపారు. కిషన్ సేవలను గుర్తించి యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడే మనస్తత్వమే కాకుండా ప్రజలకు సేవ చేయాలనే దృక్పథం కలిగిన వ్యక్తి కిషన్ అని కొనియాడారు. భవిష్యత్తులో కిషన్ ఇంకా మంచి స్థాయిలోకి రావాలని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు చక్రి, వంశీ, పవన్, శ్రీకాంత్, నాగార్జున, కిషోర్, హంసా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ హైస్కూల్ పునఃప్రారంభ పనులను పరిశీలన



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వీఆర్ హై స్కూల్‌లో జరుగుతున్న పునఃప్రారంభ పనులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదివారం ఆకస్మికంగా పరిశీలించారు. హైస్కూల్లోని ప్రతి తరగతి గదికి వెళ్లి జరుగుతున్న పనులపై ఆరా తీశారు. క్లాస్ రూమ్‌లో ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్ లను పరిశీలించారు. ఇంకా చేపట్టాల్సిన పనులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 10వ తేదీకల్లా పనులు పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. ప్లే గ్రౌండ్ ఎక్విప్ మెంట్ పై పలు సూచనలు చేశారు. వీఆర్ హై స్కూల్ పనుల్లో వేగం పెంచిన ఎన్‌సీసీ సిబ్బందిని మంత్రి నారాయణ అభినందించారు. డిజిటల్ విద్యకు సంబంధించిన పరికరాలు, ఫర్నిచర్, తదితర అంశాలపై ఎన్‌సీసీ సిబ్బందిని అడిగి తెలుసుకుని ఇంకా ఏమేమి కావాలో అన్ని త్వరితగతన ఏర్పాటు చేయాలని సూచించారు.

## వైసీపీ ముఖ్య నేతలపై కేసు నమోదు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసును సిబిఐ ఎంక్వయిరీ నిర్వహించాలని కోరుతూ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేరుకున్న విషయం తెలిసిందే. అయితే కాకాణి పూజిత ఎలాంటి అనుమతి లేకుండా నెల్లూరు జిల్లా కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద పెద్ద సంఖ్యలో వైసిపి నేతలు, కార్యకర్తలు నిలిచిపోయి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రజలతో పాటు కలెక్టరేట్ లోకి వెళ్లే ఉద్యోగులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడిందని దీంతో ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేసులు నమోదు చేశారు. ముఖ్యంగా నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, సర్వేపల్లి నియోజకవర్గం చెందిన పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలపై క్రైమ్ నెంబర్ 145 కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ చేశారు. మొత్తం మూడు సెక్షన్ల పై కేసు నమోదు చేశారు. కేసులు నమోదు చేసిన ముఖ్య నేతల పేర్లు మాజీ జెడ్పిటిసి మందల వెంకటశేషయ్య, మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, రావుల ఇంద్రసేనగౌడ్, అబ్దుల్ మస్తాన్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సిద్ధిక్ బాషా, కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాసయాదవ్, రావు శ్రీనివాసరావు, 29వ డివిజన్ కార్పొరేటర్ సత్తార్, మోయిళ్ళసురేష్, బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి తదితరులతో పాటు మరికొందరిపై కేసు నమోదయింది.

## నెల్లూరు మూలపేట పాఠశాలను మంత్రి పరిశీలన



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగర నియోజకవర్గ పరిధిలోని మూలాపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదివారం నగరపాలక సంస్థ కమీషనర్ నందన్‌తో కలిసి పరిశీలించారు. పాఠశాలలో తరగతి గదుల స్థితిగతులపై ఆరా తీశారు. నిరుపయోగంగా మారిన హెడ్ మాస్టర్ రూంను మంత్రి పరిశీలించారు. పాఠశాలను దత్తత తీసుకొని ఆధునీకరించేందుకు ముందుకొచ్చిన డీఎస్ఆర్ కనస్ట్రక్షన్స్ వారిని మంత్రి అభినందించారు. ప్రభుత్వ తోడ్పాటుతో పాటు దాతల సహకారంతో సర్కారు బడుల రూపురేఖలు మారనున్నాయని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా డీఎస్ఆర్ కనస్ట్రక్షన్స్ ప్రతినిధులకు మంత్రి నారాయణ పలు సూచనలు చేశారు. పాఠశాలలో పది తరగతి గదులు, ల్యాబ్, మ్యూజిక్ రూములు, ప్లే గ్రౌండ్ పనులు తొలుత ప్రారంభించాలని మంత్రి వారికి సూచించారు. జూన్ 12 కల్లా పెయింట్లతో సహా పనులు పూర్తి అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. నిరుపయోగంగా ఉన్న హెడ్ మాస్టర్ రూంని తొలగించాలని సూచించారు. ఈ క్రమంలో మూలపేట పాఠశాలను పరిశీలించేందుకు వచ్చిన మంత్రికి స్థానిక ప్రజలు టీడీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి నారాయణతో ఫోటోలు దిగేందుకు విద్యార్థులు, మహిళలు ఉత్సాహంగా పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, స్థానిక టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత బంగారమ్మకు గ్రామ పొంగళ్ళు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఈపూరు గ్రామ దేవత శ్రీ బంగారమ్మ తల్లికి ఆదివారం పొంగళ్ళు నివేదన కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రతి సంవత్సరం సాంప్రదాయంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా చేశారు. గ్రామ దేవత బంగారమ్మను ప్రత్యేక పుష్పాలంకరణతో అలంకరించారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు బాణాసంచా పేలుళ్ల మధ్య పొంగళ్ళు నివేదన జరిగింది. గ్రామంలోని అన్ని కులాల వారు ఐకమత్యంగా ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు. మహిళా భక్తులు భక్తిశ్రద్ధలు ఆచరిస్తూ నైవేద్యాలు అమ్మవారికి సమర్పించారు. మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు హాజరై గ్రామ దేవతను దర్శించుకున్నారు. సాయంత్రం అమ్మవారి గ్రామోత్సవాన్ని ఘనంగా చేశారు. గ్రామంలోని అన్ని వీధుల్లో గ్రామ దేవతను ఊరేగించి దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు నైవేద్యాలు సమర్పించారు. తీర్థ ప్రసాదాలు పొందారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జర్మనీలో మంత్రి ఆనం మనుమడికి సత్కారం

## ఆకట్టుకున్న కైవల్యారెడ్డి ప్రసంగం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి మనుమడు, మంత్రి కుమార్తె కైవల్యారెడ్డి,అల్లుడు రితీష్‌రెడ్డిల తనయుడు శౌరీష్‌వీరారెడ్డి సాకర్ శిక్షణకోసం జర్మనీలో పర్యటించగా తల్లి కైవల్యా రెడ్డి కూడా పాల్గొన్నారు. శౌరీష్‌వీరారెడ్డిని తెలుగుతేజంగా అక్కడి తెలుగువారిచే గుర్తించ బడి ఘనసత్కారం పొందారు. కైవల్యారెడ్డిని కూడా వారు ఘనంగా సన్మానించారు. మ్యూనిచ్ శివాలయంలో పూజలందుకున్న అనంతరం భీమాస్ ఇండి సచేన్‌లో ఏర్పాటు చేసిన సత్కారసభలో మంత్రి రామనారాయణ రెడ్డి కుమార్తె కైవల్యారెడ్డి ప్రసంగించగా అక్కడి తెలుగువారిని విశేషంగా ఆకట్టుకుంది. కైవల్యా రెడ్డి ప్రసంగిస్తూ పెహల్గామ్‌లో ప్రాణత్యాగం చేసిన భారతసైనికులకు అభినందనలు, ప్రాణాలు కోల్పోయిన సైనికులకు నివాళు లర్పిస్తున్నామన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో భారత్ అభివృద్ధిపదంలో దూసుకెళుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి ప్రదాత, గాడాంధ కారంలో మునిగిన ఆంధ్రప్రదేశ్‌కు దిక్సూచిగా నిలిచిననేత, ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, యువనేత, యువగళసారథి నారాలోకేష్ మార్గదర్శనంలో రాష్ట్రం మళ్ళీ అభివృద్ధిబాటలో పయనిస్తుందని, కూటమి ప్రభుత్వం తెలుగుప్రజల అదృష్టమని ఆమె పేర్కొన్నారు. గత వైసిపి పాలనలో రాష్ట్ర భవిష్యత్తు బాధ్యతారాహిత్యానికి గురైందని, అభివృద్ధికి విఘాతం కలిగిందని, జగన్మోహన్‌రెడ్డి పాలన అంటేనే ప్రపంచదేశాల్లో ఉన్న తెలుగువారు అసహ్యహించుకునేలా పాలనచేశారని ఆమె ఆగ్రహంగా పేర్కొన్నారు. ప్రస్థుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఐటిశాఖామంత్రి నారాలోకేష్‌లు కలిసికట్టుగా రాష్ట్ర అభివృద్ధికి కంకణంకట్టుకున్నారని కైవల్యారెడ్డి పేర్కొన్నారు. ఈపరిణామం ఆంధ్రప్రజల అదృష్టమన్నారు. ప్రవాఆంధ్రులనుద్దేశించి ఆమె ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడం ద్వారా విద్య, ఉద్యోగావకాశాల్లో ఏపి అగ్రగామిగా నిలబడుతుందన్నారు. నిలబెట్టే సత్తా చంద్రబాబునాయుడుకు ఉందని ఆమె పేర్కొన్నారు. తన తండ్రి రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని దేవాలయాల అభివృద్ధిలో, పర్యాటకరంగ అభివృద్ధిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రోత్సహిస్తున్నారని, ఏపి టెంపుల్‌టూరిజమ్ గొప్పగా అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారు. ఏపిఎన్‌ఆర్‌టి సొసైటి ద్వారా ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. ప్రవాసాంధ్రులు ఆంధ్రప్రదేశ& అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసిన రాజేంద్రప్రసాద్‌కు, ఆయన బృందానికి కైవల్యారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# డీలర్లద్వారా రేషన్ సరుకుల పంపిణీ : టీడీపీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలకు రేషన్‌షాపుల డీలర్లద్వారా సరుకులను పంపిణీ చేయడం ప్రజలకు సౌకర్యవంతమని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం వాహనాలద్వారా సరుకుల పంపిణీని నిలిపివేసి డీలర్లద్వారా పంపిణీ చేసేలా నిర్ణయించడం తెల్సిందే. కాగా ఆదివారం ఆత్మకూరు పట్టణంలో సరుకుల పంపిణీని చంద్రారెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆదేశానుసారం చంద్రారెడ్డి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. మంత్రి ఆనం ఆదేశాలమేరకు ఆత్మకూరు పట్టణంలో, మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయాప్రాంత తెలుగుదేశం నాయకులు సరుకుల పంపిణీని ప్రారంభించారు. ఈసందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ వాహనాల ద్వారా సరుకులను వాలెంటీర్ల ద్వారా ఇంటింటికి సరుకులు పంపిణీ చేస్తామని గత ప్రభుత్వం నిర్ణయించి వాహనాలను ఏర్పాటుచేసిందని, కానీ ఇంటింటికి సరుకుల పంపిణీ కూడళ్ళకే పరిమితమైందని, వారు నిర్ణీత తేదీల్లో, సమయాల్లో కాకుండా ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళతారో తెలియని పరిస్థితి కొనసాగిందన్నారు. దాంతో పలువురు తమ సరుకులను పొందలేకపోయారని, చాలామంది తీవ్రంగా అసౌకర్యానికి గురయ్యారని, సరుకులను పొందలేకపోయారని, అదీగాక సరుకులు ప్రక్కదారిపట్టే పరిస్థితి నెలకొందని చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ పరిస్థితిని గమనించిన కూటమి ప్రభుత్వం అందరికీ సౌకర్యంగా ఉండేలా, ప్రతినెలా 1నుండి15వతేదీ వరకు డీలర్లవద్ద సరుకులు పొందేలా, వికలాంగులు, వయోవృద్ధులకు ఇంటికే సరుకులు చేర్చేలా నిర్ణయించి ఆదివారం నుండి పంపిణీ ప్రారంభించిందని చంద్రారెడ్డి పేర్కొన్నారు. ప్రజలు ఇకనుండి ప్రతినెలా తమ ప్రాందంలోనే కాకుండా ఏ రేషన్‌షాపులోనైనా సరుకులు పొంద వచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తుమ్మల కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేవ్వర్లునాయుడు, పలువురు కౌన్సిలర్లు, మండల, గ్రామ, వార్డు టిడిపి నాయకులు, టిడిపి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో తీవ్ర గాయాలైన వారికి ఎమ్మెల్యే భరోసా

- తిరుపతి కిమ్స్‌లో మెరుగైన వైద్యం
- టీడీపీ కుటుంబ సభ్యులు పరామర్శ, కుటుంబానికి ఆర్థిక భరోసా



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గత నెల 29వ తేదీన కడప గడపలో జరిగిన మహానాడుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురైన ఉదయగిరి నివాసి టీడీపీ క్రియాశీలక సభ్యుడు, పరుచూరి రమణయ్యకు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అండదండలు అందిస్తున్నారు. మొదట కడపలో వైద్యం చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని కిమ్స్‌లో చేర్చారు. అక్కడ మెరుగైన వైద్యం అందుకున్న, పరుచూరి రమణయ్య, ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక నాయకుల చేత సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్, తిరుపతి ఎమ్మెల్యే పులివర్తి నానితో మాట్లాడి టీడీపీ కుటుంబ సభ్యులకి అండదండలు అందించాలని కోరారు. ఆయన సహాయంతో కిమ్స్‌లో రమణయ్యకు మెరుగైన వైద్యం అందుతుంది. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయగిరి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న బొజ్జ నరసింహులు, ఉప్పుటూరి వెంకటయ్య ఐ-టీడీపీ ఉదయగిరి అధ్యక్షులు రామ్మోహన్ యాదవ్, రోశయ్య తదితరులు తిరుపతిలోని కిమ్స్‌లో పరుచూరి రమణయ్య ను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నాకు ప్రాణ బిక్ష పెట్టారని, ఆయన చొరవతోనే పునర్జన్మను పొందాను అన్నారు.

## పసుపు గిట్టుబాటు ధర కల్పించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఎండనక వాననక పొలాలలో పనిచేసి ప్రైవేటు వడ్డీలకు అప్పులు చేసి సంవత్సరము కాలము పండించిన పసుపు పంటకు గిట్టుబాటు ధర మద్దతు రేటు లేక అల్లాడుతున్నటువంటి రైతులను పాలకులు ప్రభుత్వాలు పట్టించుకునే పరిస్థితి కనబడుటలేదు ఒకవైపున కవులు మరోవైపున పెరిగిన పెట్టుబడులు ఎరువులు ధరలు ట్రాక్టర్ ధరలు విపరీతంగా రైతులపై భారాలు మోపుతున్న ఈ పరిస్థితులలో గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వంలో క్వింటాలకు 18వేలు ఉండగా పోయిన ప్రభుత్వంలో క్వింటాల్ వక్కింటికి 15వేలు, 16వేలు ఉండగా రైతు ప్రభుత్వం రైతుల కోసమే నేను పుట్టాను రైతు క్షేమమే నా సంక్షేమము మీ రైతు కుటుంబాల ఆర్థికంగా ముందుకు నడవాలి అలా నడిచిన నాడే రైతే రాజు అని వ్యక్తం చెప్పేటువంటి ఈ ప్రభుత్వ కాలంలో పసుపు కింటాలు 9వేలకు రావడం అనేటువంటిది అత్యంత సోషనీయం ఎకరాకు పెట్టుబడి రెండు లక్షల రూపాయలు అవుతున్నది దిగుబడి 30కింటాలు వస్తుంది. వెరసి సంవత్సరం ఒక ఇంటికి రైతుకు కూలి కూడా పడటం లేదని అటువంటిది ఈ పాలకులు ప్రభుత్వాలు అర్థం చేసుకొని పండించినటువంటి పసుపు రైతులకు 15వేలు పైనుండి 16వేలు ఇచ్చినప్పుడే ఆ రైతు తిరిగి వ్యవసాయం చేయాలనేటువంటి ఒక ఆతృత సంకల్పంతోటి ముందుకు పోతాడు తప్ప లేకపోతే రైతు ఆత్మహత్తే శరణ్యమైనటువంటి పద్ధతిలో ఈనాడు నడుస్తుంది. కాబట్టి ప్రభుత్వాలు పాలకులు ఉన్నతాధికారులు ప్రత్యేకమైనటువంటి దృష్టి పెట్టి బడ్జెట్లో రైతుకి గిట్టుబాటు ధరలకి మద్దతు ధరలకి అత్యధికంగా నిధులు కేటాయించి ఆ దిశగా రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కాకు వెంకటయ్య ప్రభుత్వానికి పాలుకలకు డిమాండ్ చేస్తున్నారు.

## జననేత జననేత కామ్రేడ్ జక్కా వెంకయ్య



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** పేద, బడుగు, బలహీన వర్గాల ప్రతినిధి గా జనాలు గుండెల్లో కొలువైన జననేత కామ్రేడ్ జక్కా వెంకయ్యని సీపీఎం జిల్లా కార్యదర్శి మూల రమేష్ అన్నారు. ఆదివారం పెనుబల్లిలో ఆయన ఏడవ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి కృషి చేశారని, ఆయన స్ఫూర్తితో నెల్లూరు జిల్లాలో గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కామ్రేడ్ జక్కా వెంకయ్య ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన దళితవాడలలో అనే కాలనీల నిర్మాణానికి అనేక పోరాటాలు చేసి సాధించారు. బాబ్రీ మసీదు కూల్చివేత అనంతరం జరిగిన మతకలహాలు ఈ జిల్లాలో జరగకుండా నివారించడం కృషి చేశారన్నారు. జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ ముత్యాల గురునాధం మాట్లాడుతూ.. ఆయన కృషి పెనుబల్లి గ్రామంలో వల్ల 300 కుటుంబాల దళితులకు ఇంటి స్థలాలు, పక్కాగృహాలు వచ్చేయన్నారు.ఆయన భూసామతో భూపోరాటాలు భూమి లేని పేదలకు భూమి పంచారన్నారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా చేసుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కామ్రేడ్ చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ.. ఆయన చనిపోయేంత వరకు కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. కామ్రేడ్ జక్కా శేషమ్మ మాట్లాడుతూ.. తన యాదాస్తిని పార్టీ నిర్మాణానికి పార్టీ అభివృద్ధికి ఖర్చు చేశారన్నారు. అనారోగ్యంతో నెల్లూరులో బొల్లినేని వైద్యశాలలోఉన్నప్పుడు ఆయన కోసం పార్టీ కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి వైద్యశాల ముందు ఆయన ఆరోగ్యం కోసం రోజుల తరబడి అక్కడే ఉన్నారని తెలిపారు. ఆయన గుండె సంబంధిత వ్యాధికి చికిత్స చేయించుకుని అనంతరం 14 సంవత్సరాల పాటు తిరిగి పార్టీ పని చేస్తూ చనిపోయే వరకు ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులుమూలిగ వెంకయ్య, గండవరపు శేషయ్య, డాక్టర్ రాజేశ్వరరావు, చల్లకొలుసు మల్లికార్జున, నన్నం మాధవ్, బాబు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంకమ్మతల్లి కొలుపు వేడుకలు ముగింపు

- భారీగా తరలివచ్చిన భక్తజనసందోహం
- అమ్మవారికి ఇష్టమైన రీతిలో మొక్కులు తీర్చుకున్న వైనం



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లురు జిల్లా, రాపూరు మండలం, పంగిలి గ్రామ మేజర్ పంచాయతీ పరిధిలోని దిగువ పంగిలి పాతూరు. ఎసీ, బీసీ కాలనీల వద్ద ప్రతిష్ఠింపబడియున్న శ్రీశ్రీశ్రీ అంకమ్మతల్లి అమ్మవారి కొలుపు వేడుకల మహెూత్సవం ఆదివారం ఆహ్లాదకర వాతావరణం మధ్య అట్టహాసంగా జరిగాయి. అమ్మవారి కొలుపు ఉత్సవాలపై ఎంతో ఆసక్తితో స్వచ్ఛందంగా ముందుకొ చ్చిన గ్రామస్థులు ఇంటింటి దామాషా కింద రూ.4వేలు చెల్లించారు. గత 10 రోజుల క్రితం శ్రీశ్రీశ్రీ అంకమ్మతల్లి అమ్మవారి కొలుపు చాటింపు వె సిన నాటి నుండి మూడు రోజుల పాటు సాగిన అమ్మవారి హరికథా కాలక్షేపం, ఆర్కెస్ట్రా కార్యక్రమాలు కన్నుల పండువగా అందరినీ అలంపజె శాయి. అడపాదడపా చోటుచేసుకున్న స్వల్ప ఉద్రిక్త పరిస్థితులను సైతం ఏ మాత్రం లెక్క చేయని అంకమ్మతల్లి భక్త గ్రేసరులు అమ్మవారి5 దర్శనార్థం భక్తి ప్రపత్తులతో ముందడుగు వేయడంతో మూడవ రోజైన ఆదివారం వేకు ఝామునే నియమ నిష్ఠ లతలోనూ, భక్తి శ్రద్ధలతోనూ, ఆధ్యాత్మిక చింతనతోనూ గ్రామదేవత శ్రీశ్రీశ్రీ అంకమ్మతల్లి అమ్మవారికి పొంగళ్ళు పెట్టి.. మొక్కులు తీర్చుకున్న స్థానిక భక్త గ్రేసరులు తమ తమ సమీప బంధు మిత్ర సపరివారాలైన చుట్టాలను ఆహ్వాలను ఆహ్వానించి కమ్మని విందుతో చక్కటి ఆతిథ్యమిచ్చారు. అంకమ్మతల్లి కొలుపు వేడుకలు ముగింపు నేపథ్యంలో సుధూర ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన బంధుమిత్రులతో సందడి వాతావరణం నెలకొంది. మూడు రోజుల పాటు ఆరోగ్యకర వాతావరణంలో సాగిన అంకమ్మతల్లి కొలుపు వేడుకలతో దిగువ పంగిలి గ్రామమంతా సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జీవవైవిధ్య పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట

- శేషాచలం నుంచి సీతారామపురం వరకు టైగర్ కారిడార్
- 80 నిఘానేత్రాలు.. 220 సాసర్పిట్స్ ఏర్పాటు
- అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ పందిళ్ల రవీంద్రబాబు



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** అటవీ ప్రాంతాల్లో హాయిగా ఊపిరి పోసుకుంటున్న జీవవైవిధ్య రక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అటవీశాఖ రాపూరు రేంజ్ ఆఫీసర్ పందిళ్ల రవీంద్రబాబు తెలిపారు. విభజిత రాపూరు అటవీ రేంజ్ పరిధిలోని దాచూరు, గోనుపల్లి, కలువాయి ఎలక్షన్ల పరిధిలోని ఎర్రచందనం అక్రమ రవాణా, వన్యపాణి వధ, అక్రమ మైనింగ్ తదితర కలాపాలపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా అటవీ అధికారి కదిరి మహబూబ్ బాషా ఆదేశానుసారం క్షేత్రస్థాయిలో గాలింపులు, కూంబింగ్లు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో ఆత్మకూరు రేంజ్ పరిధిలోని వెంకటాపురం, కృష్ణాపురం ప్రాంతాల్లోనూ, అదేవిధంగా రాపూరు రేంజ్ పరిధిలోని చిట్వేల్ సరిహద్దు ప్రాంతమైన కూలమర్రిలో పులి సంచారాన్ని గుర్తించడం తెలిసిందేనన్నారు. దీనికి తోడు శేషాచలం నుంచి రాపూరు వెలుగొండ అడవుల మీదుగా నల్లమల ఫారెస్ట్ వరకు దట్టమైన వృక్షసంపదతోపాటు వనరులతో కూడిన నివాస యోగ్యమైన వాతావరణం అనుకూలంగా ఉండటంతో పులి జాతి ఎక్కువగా రాకపోకలు సాగిస్తుండటం పలుసందర్భాల్లో పశువుల కాపరులు, ఫలసాయం కోసం అడవుల్లో తిరిగే గిరిజనులు గుర్తించి అటవీ అధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. దీంతో సమగ్ర సర్వే ద్వారా వాస్తవాలను గుర్తించిన అటవీ ఉన్నతాధికార యంత్రాంగం సిఫారస్సు మేరకు ఉమ్మడి జిల్లాలోని తిరుపతి శేషాచలం రిజర్వు ఫారెస్ట్ నుంచి రాపూరు, ఆత్మకూరు రేంజ్లను కలుపుతూ ఉదయగిరి రేంజ్ –పరిధిలోని సీతారామపురం అడవుల వరకు టైగర్ కారిడార్గా నిర్ధారించడం జరిగిందన్నారు. రాపూరు రేంజ్ పరిధిలోని ఎర్రచందనం అక్రమ రవాణా, అడవి జంతువుల వేట, ఇతర అసాంఘిక కలాపాలను గుర్తించి చర్యలు తీసుకునేందుకు వీలుగా 80 నిఘానేత్రాలు ఏర్పాటు వన్యప్రాణుల దాహర్తిని తీర్చేందుకు 220 సాసర్పిట్స్(నీటితొట్లెలు) ఏర్పాటు చేయడం తోపాటు ప్రతి రోజు క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

# హామీలు అమలుచేయకుండా ప్రజలకు కూటమి ప్రభుత్వం వెన్నుపోటు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కూటమినేతలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుచేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని, అందుకే తాము ఈనెల4వతేదీన వెన్నుపోటుదినం నిర్వహించనున్నామని, అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వైసిపి రాష్ట్ర, జిల్లా, మండల,పట్టణ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరులోని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో వెన్నుపోటుదినం కార్యక్రమ పోస్టర్లను నాయకులు విడుదల చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఎన్నో హామీలిచ్చిన కూటమి నాయకులు అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఏ ఒక్కహామీని అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని, ఏరుదాటకముందు బోటు మల్లన్న, ఏరుదాటాక బోడిమల్లన్న అన్న చందంగా ఉందని వారు విమర్శిం చారు. మోసపూరితవాగ్ధానాలతో ప్రజలను మభ్యపెట్టారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఈఏడాది పాలనలో ప్రతిపక్షపార్టీనేతలపై అక్రమకేసులు, అరెస్టలు, ఆస్థులధ్వంసం తప్ప అభివృద్ధి దిశగా అడుగులు వేయడం లేదన్నారు. వేలకోట్లు అప్పులు చేశారేకానీ సంక్షేమకార్యక్రమాలు అమలుచేయడం లేదని వారు ధ్వజమెత్తారు. గతంలో వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు 90శాతం అమలుచేశారని, అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు చూపించారని, కూటమి నేతలు సాధ్యంకాని హామీలిచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారం పొందారని వారు దుయ్యబట్టారు. ఈనెల4వతేదీన ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండువద్ద అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు వెన్నుపోటుదినం పేరుతో నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో అందరు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వైసిపి మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి అల్లారెడ్డి ఆనందరెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, మర్రిపాడు, అనంతసాగరం వైసిపి అధ్యక్షులు చెన్ను వెంకటేశ్వర్లురెడ్డి, బిజివేముల పిచ్చిరెడ్డి, రాష్ట్ర ఎస్‌సి విభాగం కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, జిల్లా వైసిపి కార్యదర్శి పులిమి రమేష్‌రెడ్డి, పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు మతీవర్, నాయకులు ఏ.కోటిరెడ్డి, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, సిరిగిరి వెంకటేశ్వర్లురెడ్డి, సయ్యద్ జమీర్‌బాషా, షేక్ పర్వీన్, సుబ్రహ్మణ్యంరెడ్డి, కల్పన, హేమ, కవిత, పాలేటి వెంగళరెడ్డి, జమ్రు, వినోద్, కలామ్, గోవర్ధన్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో రేషన్ సరుకులు పంపిణీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలో రేషన్ దుకాణాల వద్ద ఆదివారం లబ్ధిదారులకు సరుకులు పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చదువుకు దుకాణాల వద్ద సరుకులు పంపిణీ చేస్తున్న డంతో లబ్ధిదారులు అక్కడికి చేరుకొని సరుకులు తీసుకున్నారు. ఈ తరుణంలో మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు దగ్గరుండి లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందేలా చూశారు. మండల కేంద్రమైన మర్రిపాడులో నియోజకవర్గ తెలుగు యువత నాయకులు ముప్పాళ్ళ వెంకట చౌదరి ఆధ్వర్యంలో రేషన్ సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు అనుకూలమైన విధంగా రేషన్ సరుకులను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. అందుకు సంబంధించి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండల అభివృద్ధి కాకుండా నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. మంత్రి ఆనం అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ ముందుకు దూసుకెళ్తుందని అన్నారు. అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలను కూడా ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఎన్నికల హామీలను నిలబెట్టుకుంటున్న ఘనత కూటమి ప్రభుత్వానినేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ టిడ్కో చైర్మన్‌ను కలిసిన జిల్లా జనసేన నేత



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** ఏపీ టిడ్కో చైర్మన్, నెల్లూరు జిల్లా సంచాలకులు వేములపాటి అజయ్ కుమార్‌ను ఆదివారం జిల్లా జనసేన పార్టీ సీనియర్ నేత బెల్లపు వెంకట సుధా మాధవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని వారి నివాసంలో అజయ్ కుమార్‌ను కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం వారి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాలపై చర్చించారు. త్వరలో జిల్లాకు వస్తానని, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా సంచాలకులు అజయ్ కుమార్ తెలియజేశారు.

## కమతం పద్మావతి పార్థివ దేహానికి నివాళి : ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావు, సీనియర్ జర్నలిస్ట్ ప్రేమ్‌చంద్ తల్లి కమతం పద్మావతి శనివారం స్వర్గస్తులైనారు. ఆదివారం పడారుపల్లి లోని వారి నివాసం నందు కమతం పద్మావతి పార్థివ దేహానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రప్ప స్వామికి సోమవారపు ప్రత్యేక పూజలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు నడుమూరు నుండి వేంచేసి ఉన్న శ్రీ గురప్ప స్వామి శ్రీ అంకాలమ్మ శ్రీ నాగవరపు అమ్మ దేవతలకు సోమవారాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. గురువారెడ్డి ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేకంగా అభిషేకాలు జరిపించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరుకుని స్వామివారిని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు.